తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
3 నవంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 137
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ప్రజాపాలన అంటే ప్రతిపక్షం గొంతు నొక్కడమా?

- ప్రశ్నిస్తే కేసులు పెట్టి బెదిరిస్తారా
- శ్రీనివాస్ గౌడ్ తదితరులపై కేసులు దారుణం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**తరంగాలు హైదరాబాద్,**

ప్రజాపాలన అంటే ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా అని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కేసులు కొత్త కాదని, ఎన్ని బెదిరింపులకు పాల్పడినా, అక్రమ కేసులు పెట్టినా ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని స్పష్టం

-మిగతా 3 లో



# మీకంటే మేమే బేటర్

## మోడీకి రేవంత్ స్ట్రాంగ్ కౌంటర్



- బీజేపీ రాష్ట్రాల్లో చీకట్లు..మా రాష్ట్రంలో వెలుగులు
- 11 నెలల్లోనే సంక్షమం, అభివృద్ధి పరుగులు
- 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చాం
- 11 నెలల్లోనే దాదాపు 50వేల మంది యువతకు ఉద్యోగాలు
- బీఆర్ఎస్ దుష్పరిపాలనకు చరమగీతం పాడాం
- పేదలకు ఆరోగ్యశ్రీని పది లక్షలకు పెంచాం
- ప్రధాని మోడీ విమర్శలకు ఎక్స్ వేదికగా రేవంత్ ఘాటు సమాధానం


**తరంగాలు హైదరాబాద్,**

కాంగ్రెస్ హయాంలో చీకట్లను తరిమేసి వెలుగులు నింపామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ, తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్ ఇలా తదితర అంశాలను వివరిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ

-మిగతా 3 లో

## దేశవ్యాప్తంగా

# కులగణన జరగాల్సిందే



- కాంగ్రెస్ దీనికి కట్టుబడి ఉంది
- కులగణనపై సలహాలు, సూచనలు తీసుకుంటం
- సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీ పేటెంట్
- కులగణన కార్యక్రమం కోసం 5న రాహుల్ రాక
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్

**తరంగాలు హైదరాబాద్,**

దేశవ్యాప్తంగా కులగణన జరగాలన్నది తమ పార్టీ నిర్ణయమని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. నవంబర్ 5న బోయినపల్లిలోని మహాత్మా గాంధీ ఐడియాలాజీ సెంటర్‌లో కులగణనపై సలహాలు, సూచనల కోసం నిర్వహించే కార్యక్రమంలో కాంగ్రెస్?అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ చీఫ్?ఖర్గే పాల్గొంటారని పేర్కొన్నారు. కులగణన ప్రక్రియకు సంబంధించిన వివరాలు

-మిగతా 3 లో



## ప్రచారం కోసమే తెలంగాణ సీఎం మార్పు

- సంక్రాంతి ముందు సర్పం ఎన్నికల నిర్వహణ
- ఇందిరమ్మ ఇళ్ల కోసం అడుగులు వేస్తున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టీకరణ

**హైదరాబాద్,**



తెలంగాణలో సీఎం మార్పుపై బిజెఎల్‌పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అటు కాంగ్రెస్, ఇటు మంత్రులు భగ్గుమన్నారు. ఈ ప్రచారంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘాటుగా స్పందించారు. శనివారం

-మిగతా 3 లో



## అద్భుతమైన స్కీములకు స్కాములుగా ముద్ర

- తెల్లారితే బూట్ల చప్పళ్లతో తెల్లారుతున్న తెలంగాణ
- ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

**తరంగాలు హైదరాబాద్,**

కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన స్కీములను స్కాములని దుష్ప్రచారంరం చేసిన దుర్మార్గులు ఇకనైనా తీరు మార్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హితవు పలికారు. గత పదేండ్లలో తెలంగాణలో వేల కోట్ల అభివృద్ధి జరిగిందని కేంద్రం ప్రకటించిన లెక్కలను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ చురకలంటించారు. కళ్లముందు ఆవిష్కృతమైన ఈ అద్భుతాలను చూసి ఇప్పటికైనా

-మిగతా 3 లో



## కులగణనకు భారీగా కసరత్తు

- సమగ్ర వివరాలు సేకరణ దిశగా అడుగులు
- ప్రజలు సహకరిస్తే సజావుగా సర్వే

**తరంగాలు హైదరాబాద్,**

నవంబర్ 6వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బిసి కులగణన సర్వే ఈనెల 30వ తేదీలోపు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే 85 వేల మంది ఎన్యూమరేటర్లు ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించనున్నారు. ప్రతి 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్‌వైజర్‌ను

-మిగతా 3 లో



## 25నుంచి పార్లమెంట్ సమావేశాలు

- కీలక బిల్లులకు ఆమోదించే అవకాశం

**న్యూఢిల్లీ,**

పార్లమెంట్ శీతాకాల సమావేశాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం సమాయత్తమవుతోంది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకూ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలిసింది. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్'

-మిగతా 3 లో

## అధికారం అడ్డం పెట్టుకుని అక్రమాలు

- రాజభోగాల కోసం ప్యాలెస్‌ల నిర్మాణం
- పర్యావరణ విధ్వంసంతో రుషికొండలో ప్యాలెస్‌లు
- భోగ విలాసాల కోసం ప్రజాధనం దుర్వినియోగం
- జగన్ తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు

**తరంగాలు విశాఖపట్టణం,**


రుషికొండ నిర్మాణాలు చూస్తే గుండె చెదిరే నిజాలు వెలుగు చూస్తున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అధికారం అడ్డు పెట్టుకొని చేసే తప్పులకు ఇదో కేస్ స్టడీ అంటూ మండిపడ్డారు. ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటివి సాధ్యమా అనిపించిందని..

-మిగతా 3 లో






## ఎక్స్ ఉద్యోగులకు ఎలాన్ మస్క్ షాక్



**తరంగాలు న్యూఢిల్లీ,**

ప్రపంచ వ్యాప్తంగా లేఆఫ్స్ పర్వం కొనసాగుతోంది. కరోనా మహమ్మారి వ్యాప్తి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం సంకేతాల నేపథ్యంలో దాదాపు అన్ని సంస్థలు తమ ఉద్యోగుల్ని ఎడాపెడా పీకేసిన విషయం తెలిసిందే. చిన్నా, పెద్ద కంపెనీలన్న తేడా లేకుండా అన్ని సంస్థలూ ఉగ్యోగులకు లేఆఫ్స్ ప్రకటించాయి. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి. విడతల వారీగా ఉద్యోగులను ఇంటికి పంపుతున్నాయి. తాజాగా బిలియనీర్ ఎలాన్ మస్క్ ఆధీనంలోని మైక్రోబ్లాగింగ్ సైట్ ఎక్స్ తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. నవంబర్ 5న జరగున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ప్రమోట్ చేయడంలో బిజీగాఉన్న మస్క్.. తన ఎక్స్ ప్లాట్‌ఫామ్‌లో ఉద్యోగులకు ఉద్వాసన పలికినట్లు తెలిసింది. తాజా రౌండ్‌లో ఎక్స్‌లోని ఇంజినీరింగ్ విభాగం ఉద్యోగులను తొలగించినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. అయితే ఎంతమంది ఉద్యోగులను తొలగిస్తున్నది ఇంకా స్పష్టత రాలేదని సదరు నివేదిక తెలిపింది. రెండు నెలల క్రితం కంపెనీకి సంబంధించిన విషయాలపై ఉద్యోగులకు ఓ పేజీ నివేదిక ఇవ్వాలని ఎక్స్ కోరింది. దాని ఆధారంగా ఉద్వాసన పలికినట్లు సదరు నివేదిక పేర్కొంది. ఉద్యోగులకు మెయిల్స్ ద్వారా లేఆఫ్స్ సమాచారం అందించినట్లు తెలిసింది. అయితే, ఈ తాజా లేఆఫ్స్‌పై ఎక్స్ బహిరంగంగా ఎలాంటి ప్రకటనా చేయలేదు

## తిరుమలకు పోటెత్తిన భక్తులు

### దర్శనానికి 24 గంటల సమయం

**తరంగాలు తిరుమల,**

తిరుమలకు మరోమారు భక్తులు పోటెత్తారు. దీపావళి పండుగ, వారాంతపు సెలవులు కలిసి రావడంతో శ్రీవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలకు చేరుకున్నారు. శుక్రవారం సాయంత్రం నుంచి తిరుమలకు భక్తులు తాకిడి పెరగడంతో ఎలాంటి టోకెన్లు లేని సామాన్య భక్తులకు.. శ్రీవారిని దర్శించుకునేందుకు సుమారు 24 గంటల సమయం పడుతోందని సమాచారం.

## గ్రామ సభలు లేకుండా ఇందిరమ్మ కమిటీల ఏర్పాటా...?

### -బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి

**తరంగాలు ప్రతినిధి:వర్ధన్నపేట**

గ్రామ సభలు లేకుండా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయడం ప్రజా వ్యతిరేక నిర్ణయం అని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలు ఏర్పాటు చేయకుండా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వ నిధులను ఉపయోగించుకొని నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్ల కోసం కమిటీ ఏర్పాట్ల విషయంలో గ్రామ సభలు నిర్వహించకుండా ఏకపక్షంగా కాంగ్రెస్ కార్యకర్తలకు,కాంగ్రెస్ ప్రతినిధులకు కమిటీలలో స్థానం కల్పించడం ఎలా ప్రభుత్వం సమర్ధించుకుంటుందని ప్రశ్నించారు. 15 ఫైనాన్స్



కమిషన్ ద్వారా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద వచ్చే నిధులను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఉపయోగించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం అన్ని పార్టీలను కలిపి గ్రామాలలో కమిటీలను ఏర్పాటు చేయకుండా సరియైన లబ్ధిదారులను ఎంపిక చేయకుండా కేవలం స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలకు, స్థానిక కాంగ్రెస్ నాయకులకు చెందిన అనుచరులను ఎంపిక చేసే విధంగా ఇందిరమ్మ కమిటీలు ఏర్పరచుకోవడం చాలా విడ్డురంగా ఉందని ఆరోపించారు. సొమ్ము ఒకరిది సోకొకరిది అనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామ పంచాయతీలకు గ్రామ ప్రజల అభివృద్ధి కోసం విడుదలవుతున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మాత్రమే విడుదలవుతున్నాయని గొప్పలు చెప్పుకుంటూ డబ్బాలు కొట్టుకుంటున్న స్థానిక ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు ఇప్పటికైనా నిజాలు తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం అండ లేకుండా మీరు ఏ ఒక్క పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వ సొంత నిధులతో అమలు చేసే సత్తాలేని ప్రభుత్వం గొప్పలకు పోతుందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామాల్లో అన్ని పార్టీలను కలుపుకొని కమిటీలు ఏర్పాటు చేయడం ద్వారా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి లబ్ధి చేకూరేలా చేయాలని లేదంటే కాంగ్రెస్ నాయకులు కమిషన్లు తీసుకొని కేటాయించే పద్ధతులను బయటపెట్టి బట్టలు విప్పి రోడ్లమీద పరిగెత్తేలా చేస్తామని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు.

## మంకీపాక్స్ దడ..

### -కాంగో, ర్వాండాల్లో 50వేల మందికి వ్యాక్సినేషన్ : డబ్ల్యూహెచ్ఓ వెల్లడి

**తరంగాలు జెనీవా**

డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ర్వాండాల్లో 50వేల మందికి పైగా ప్రజలకు మంకీ పాక్స్ (ఎంపాక్స్) వ్యాక్సినేషన్‌ను అందజేసినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) చీఫ్ టెడ్రోస్ అదనామ్ గెబ్రెయెసెస్ తెలిపారు. అమెరికా, యురోపియన్ కమిషన్ అందజేసిన విరాళాల ఫలితంగా ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. డబ్ల్యూహెచ్ఓ, దాని భాగస్వామ్య పక్షాలు ఏర్పాటు చేసిన యంత్రాంగం కింద దాదాపు తొమ్మిది లక్షల వ్యాక్సిన్ డోసులను తొమ్మిది దేశాలకు కేటాయించామని ఆయన విలేకర్లకు తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి దాదాపు 60లక్షల డోసులు అందుబాటులో వుంటాయని చెప్పారు. ఈ వ్యాధి ఇప్పటికీ ఇంకా అదుపులోకి రాలేదని ఆఫ్రికన్



యూనియన్ ఆరోగ్య పర్యవేక్షణ సంస్థ గురువారమే హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఆయన ప్రకటన వెలువడింది. కోవిడ్ కన్నా మరింత తీవ్రమైన అంటువ్యాధి కాకుండా నివారించాలంటే ముందుగానే జాగ్రత్తపడాల్సి వుందని, ఇందుకోసం అవసరమైన వనరులను అందించాల్సిందిగా కోరింది. ఇప్పటివరకు ఆఫ్రికాలో 1100మందికి పైగా ఎంపాక్స్‌తో మరణించారు. జనవరి నుంచి 48వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. మెజారిటీ మరణాలు కాంగోలో సంభవించాయి. దీంతో గత నెలలో ఇక్కడ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను చేపట్టారు.

**మంకీపాక్స్ లక్షణాలతో తిరుచ్చి ప్రభుత్వాస్పత్రిలో వ్యక్తి ఐసొలేషన్**

షార్జా నుంచి వచ్చిన 32ఏండ్ల వ్యక్తి ఎంపాక్స్ లక్షణాలతో బాధపడుతుండడంతో తిరుచ్చి ప్రభుత్వా సుపత్రిలో ఐసొలేషన్ వార్డులో వుంచారు. గురువారం తెల్లవారు జామున ఎయిర్ ఇండియా విమానంలో వచ్చిన ఆ వ్యక్తి షార్జాలో ఒక ప్రైవేటు సంస్థలో పని చేస్తున్నాడని అధికారులు తెలిపారు. స్వల్పంగానే లక్ష ణాలు కనిపిస్తున్నాయని, ఆ వ్యక్తి నమూ నాలను సేకరించి చెన్నైకు పరీక్షల నిమిత్తం పంపినట్లు పేర్కొన్నారు. ఇంకా ఫలితాలు రావాల్సి వుందన్నారు. అప్పటివరకు ఐసొ లేషన్‌లో వుంచుతామని తెలిపారు.

# మీకంటే మేమే బెటర్

(మొదటి తరువాయి)

మేరకు ప్రధాని మోడీ విమర్శలకు ఘాటు సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఆనందం వెల్లువిరుస్తోందన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చామని.. 11 నెలల్లోనే దాదాపు 50వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించామని సీఎం రేవంత్ ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ప్రియమైన నరేంద్ర మోదీ జీ. నా రాష్ట్రం, నా ప్రభుత్వం గురించి మీరు చేసిన ప్రకటనలలో అనేక అపోహలు, అవాస్తవాలపై స్పష్టత ఇవ్వడానికి నేను సంతోషిస్తున్నాను. డిసెంబర్ 7 న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి రాష్ట్రంలో ఆనందం ఆశలు వెల్లువెత్తాయి. దశాబ్దం బీఆర్ఎస్ దుష్పరిపాలన పోయి ప్రజల్లో సంతోషం వెల్లివిరిసిందన్నారు. బాధ్యతలు స్వీకరించిన రెండు రోజుల్లోనే, తెలంగాణ ప్రభుత్వం మొదటి, రెండవ వాగ్దానాన్ని నెరవేర్చింది. అన్ని టీజీఎస్‌ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల ఆరోగ్య సంరక్షణ, ఆసుపత్రి కవరేజీని విడుదల చేసింది. గత 11 నెలల్లో తెలంగాణాలోని సోదరీమణులు, తల్లులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ప్రయాణించారు. రాష్ట్రవ్యాప్తంగా 101 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు. ఒక సంవత్సరంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 3,433.36 కోట్లు ఖర్చు చేశాం. మా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే, మేము రైతులకి భరోసా ఇస్తూ రైతు రుణమాఫీని అమలు చేశాం. 22 లక్షల 22 వేల మంది రైతులు ఇప్పుడు ఎలాంటి రుణం లేకుండా, రాజులా జీవిస్తున్నారు. రూ. 2,00,000 వరకు రైతుల రుణాలన్నీ మాఫీ చేయబడ్డాయి. 25 రోజుల్లో 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు. ఇళ్లకు 200 యూనిట్ల వరకు గృహ విద్యుత్ ఛార్జీ లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీంతో మహిళలు మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎక్కువగా ఉంటే, కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో కేవలం రూ.500 కే సిలిండర్ లభిస్తుండడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మా హయాంలో ఇప్పటివరకు 1.31 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్ రీఫిల్‌లు జరిగాయి. 42,90,246 మంది లబ్దిపొంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యువత కోసం ఉద్యోగ నియామకాలను చేపట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించింది. అన్ని స్థాయిల పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహిస్తోంది. గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలను 11 నెలల కంటే తక్కువ సమయంలో నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం 50,000 మంది అర్హులైన యువతకు ఉద్యోగాలు కల్పించింది. ఇది ఏ బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం చేయని రికార్డు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంగా పాఠశాల విద్యార్థులను విస్మరించింది. దశాబ్దం తర్వాత సంక్షేమ హాస్టళ్లలో పేద పిల్లలకు మెస్, కాస్మోటిక్ చార్జీలను 40 శాతానికి పైగా పెంచాం. గతంలో నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని శుభ్రం చేసి పునర్వైభవం తీసుకొస్తున్నాం. గత 10 ఏళ్లలో ఆక్రమణలకు గురై, ధ్వంసం చేసిన మా సరస్సులు, నాలాలు విలువైన నీటి వనరులను కూడా మేము పరిరక్షిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క అంగుళం సరస్సు కూడా ఆక్రమణకు గురికాలేదు. అలాగే మేము ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. మేము యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, జఎ స్పోర్ట్స్ యూనివర్శిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కోసం బాల్ రోలింగ్‌ను సెట్ చేశాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానంపై పవిత్రమైన నిబద్ధతతో ఉన్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు.గత 11 నెలల్లో మేము తెలంగాణలో చీకట్లను పారద్రోలి వెలుగులను నింపాం' అని రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్టు చేశారు.ప్రధాని మోదీ విమర్శలకు 'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సమాధానమిచ్చారు.

# అద్భుతమైన స్కీములకు స్కాములుగా ముద్ర

(మొదటి తరువాయి)

మారాలని సూచించారు. పంటల దిగుబడిలోనే కాదు, పశు సంపద లోనూ గత పదేండ్లు పండగేనని చెప్పారు. కులవృత్తులకూ కేసీఆర్ కొండంత అండగా నిలవడం వల్లే పశుసంపదలోనూ గణనీయ వృద్ధి సాధించని తెలిపారు. గ్రామీణ తెలంగాణలో ఉపాధి పెంచాలనే తపన, సంపద సృష్టిలో అందరినీ భాగస్వామ్యం చేయాలనే తాపత్రయం తమదని వెల్లడించారు. తెలంగాణలో ఉన్న డిమాండ్ తగ్గట్టుగా ఇక్కడే మాంసం, పౌల్ట్రీ ఉత్పత్తులు పెంచే ప్రయత్నం చేశామన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రతినిత్యం వచ్చే వందలాది లారీల దిగుబడికి గత పదేండ్లలో క్లళెంవేశాని చెప్పారు. ప్రతి ఆలోచన వెనక ఒక సుదీర్ఘ అధ్యయనం ఉందని, కేసిఆర్ లక్ష్యం ఆరోగ్య తెలంగాణ నిర్మాణమని స్పష్టం చేశారు. నేడు గొర్లు, చేప పిల్లల పంపిణీని నిలిపేసి కుల వృత్తులను రూపుమాపే కుట్రలు చేస్తున్న పాలకులారా కేంద్ర లెక్కలు చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ ఎక్స్ వేదికగా సూచించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయని కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామిక తెలంగాణలో మరోసారి ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెల్లవారే రోజులొచ్చాయని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కులను అడిగితే బెదిరింపులకు పాల్పడుతారని, పోరాడితే సస్పెన్షన్లు చేస్తారని మండిపడ్డారు. ఇది నియంతృత్వ రాజ్యమని, ప్రభుత్వం నిర్బంధాన్ని నిర్మిస్తున్నదని చెప్పారు. పోరాటం తెలంగాణకు కొత్తకాదని, ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉన్నదని తెలిపారు. ఆ సహజత్వాన్ని ఎత్తిపడుతూ నిర్బంధాన్ని ఎదురిస్తామని, ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్ధరణకై పోరాడుతామని చెప్పారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలులో ఉండగా, 13 జిల్లాల్లో అధికారికంగా, 20కిపైగా జిల్లాల్లో అనధికారికంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అధికారం అడ్డం పెట్టుకుని అక్రమాలు

(మొదటి తరువాయి)

కలలో కూడా ఊహించలేమన్నారు. ఇటువంటి నేరాలు చెయ్యాలంటే చాలా తెగించాలి.. ఒక వ్యక్తి విలాసాల కోసం ఇంత దారుణమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను చాలా దేశాలు తిరిగానని, పాలకులను చూశాను కానీ ఒక సీఎం విలాసం కోసం పర్యావరణ విధ్వంసం చేసి ప్యాలెస్ నిర్మించుకోవడం చేయలేదన్నారు.

ఒక ముఖ్యమంత్రి విలాసం కోసం పర్యావరణాన్ని విధ్వంసం చేసి ప్యాలెస్ కట్టుకోవడం ఎక్కడా చూడలేదని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గత వైకాపా ప్రభుత్వం హయాంలో రుషికొండపై నిర్మించిన భవనాలను మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం చంద్రబాబు పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎవరూ కలలో కూడా ఊహించనిది జరిగింది. ఒక వ్యక్తి విలాస వంతమైన జీవితం కోసం ఏవిధంగా కార్యక్రమాలు చేస్తాడనేది ఇక్కడి భవనాలు చూశాకే తెలిసింది. గుండె చెదిరిపోయే నిజాలు బయటకు వస్తున్నాయి. గతంలో.. మీడియా, ఇతరులు ఎంత ప్రయత్నించినా రుషికొండపై ఏం చేస్తున్నారో తెలియకుండా చేశారు. ఎన్జీటీ, హైకోర్టు, కేంద్ర ప్రభుత్వాన్ని మభ్యపెట్టారు. ఒక రాష్ట్ర ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని ఏ విధంగా చేయగలరో అనే దానికి ఇక్కడి పరిస్థితి ఒక ఉదాహరణ. నేను, నా మిత్రుడు పవన్ కల్యాణ్ కూడా ఇక్కడకు రావాలని ప్రయత్నించాం. ఎవరినీ రానీయకుండా చేశారు. ఇవాళ ఇక్కడ ఏం జరిగిందో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది.. ఆ అధికారం ప్రజలే మాకు ఇచ్చారు. రుషికొండ బీచ్.. విశాఖలోనే అత్యంత అందమైన ప్రాంతం. భవనాల్లో ఎక్కడ కూర్చున్నా సముద్రం వ్యూ కనిపించేలా కట్టారు. పూర్వం రాజులు, చక్రవర్తులు కూడా ఇలాంటి భవనాలు నిర్మించుకోలేదని చంద్రబాబు అన్నారు. ఒక వ్యక్తి తన స్వార్థం కోసం ఇలాంటి పనులు చేశారు. ఇలాంటి విలాసవంతమైన భవనాలు నిర్మిస్తున్నారని ఊహించలేం. ప్రజాధనంతో ఇలాంటి భవనాలు కట్టుకోవడం దారుణం. ఈ భవనాలు చూసి ఆశ్చర్యం, ఉద్వేగం కలిగింది. బాత్ టబ్ కోసం రూ.36లక్షలు ఖర్చు చేశారు. ఫ్యాన్సీ ఫ్యాన్లు పెట్టారు. ఇలాంటి షాండ్లియర్లు కూడా నేనెక్కడా చూడలేదు. భవనాలకు మార్బుల్స్ విదేశాల నుంచి తీసుకొచ్చారు. చాలా దేశాలు తిరిగా.. ఎంతో మంది నేతలను చూశాను కానీ, ఎవరూ ఇలాంటి ప్యాలెస్‌లు కట్టుకోలేదు. ఢిల్లీ పెద్దలు కూడా విశాఖలోని నేవీ గెస్ట్‌హౌస్‌లోనే ఉన్నారు. పర్యాటకశాఖ కోసమే నిర్మించామని అనేకసార్లు చెప్పారు. పేదలను ఆదుకుంటామనేవారు ఇలాంటివి కట్టుకుంటారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు రూ.400 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. ఈ నిధులు ఖర్చు పెడితే రోడ్లపై గుంతలు పూడ్చటం పూర్తయ్యేది. ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లో పనికివస్తారా? ప్రజలు ఆలోచించాలి. ఈ భవనాలు అందరికీ చూపిస్తాం. వీటిని దేనికి వాడుకోవాలో నాకు అర్థం కావడం లేదు. ఇక్కడ క్యాంప్ ఆఫీస్ కట్టడం ఏమిటో అర్థం కాలేదు. ప్రజలంటే ఎంతో కొంత భయం ఉంటే సమాధానం చెప్పాలి. ప్రజాధనం దోచుకుని గతంలో ఊరికొక ప్యాలెస్ కట్టుకున్నారు. అధికారంలో శాశ్వతంగా ఉంటాననే భ్రమలతో ఇలాంటివి కట్టారు. విశాఖ ప్రజలను మోసం చేసేందుకు ఇలాంటి తప్పుడు పనులు చేశారు' అని చంద్రబాబు విమర్శించారు.నిర్మాణ వ్యయం బిల్లులు అన్నీ ప్రజల ముందు పెడతామన్నారు. టబ్ కోసం 36లక్షలు, కమోడ్ కోసం 12లక్షలు ఖర్చు చేశారని చెప్పారు.

# కులగణనకు భారీగా కసరత్తు

(మొదటి తరువాయి)

ప్రభుత్వం నియమించింది. ఇక గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు సైతం ఈ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. వీరితో పాటు పాఠశాల ఉపాధ్యాయులను కూడా ఈ సర్వేకు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. పాఠశాల వేళలు అయిపోయిన తరువాత ఒక్కో ఉపాధ్యాయుడు ప్రతిరోజు 5 నుంచి 7 ఇళ్లను సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలోనే ఎన్యుమరేటర్‌లకు, సూపర్‌వైజర్‌లకు, ఇతర సిబ్బందికి ఆకర్షణీయమైన వేతనాన్ని చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే సర్వే జరిగే ప్రతి గ్రామంలో ముందుగా డప్పు చాటింపు వేయించాలని, సర్వే నిర్వహించే సమయంలో కలెక్టర్‌లు క్షేత్రస్థాయిలో తిరిగి తనిఖీలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. గ్రేటర్ హైదరాబద్ పరిధిలో 21 వేల మంది ఎన్యుమరేటర్‌లను ప్రభుత్వం వినియోగించుకుంటుంది. రాష్ట్రంలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహిస్తామని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కూడా స్పష్టం చేశారు. ఈ కులగణన సందర్భంగా తప్పుడు సమాచారం ఇచ్చినా.. తప్పుడు సమాచారం నమోదు చేసినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కులగణన సర్వే సందర్భంగా కులం పేరు తప్పుగా నమోదు చేయించుకుంటే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. కులగణన బృహత్తర కార్యక్రమమని, ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాటి కేసీఆర్ సారథ్యంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఎక్కడ ఉందో తెలియదని అన్నారు. ఆ వివరాలు ఏమయ్యాయో ఆ దేవుడికే తెలుసునన్నారు. అయితే ఆనాటి వివరాలు తెలియవని అంటే సరిపోదు. అవి ఏమయ్యాయో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. సర్వేలో కేవలం బిసి జనాభా గురించి కాకుండా రాష్ట్ర సమగ్ర అభివృద్దిని దృష్టిలో పెట్టుకుని అన్ని వివరాలు సేకరిస్తే మంచిది. ఈ గణన ద్వారా బీసీలతో పాటు అన్ని కులాల జనాభా లెక్కలు, వారి ఆర్థిక స్థితిగతులు తెలుస్తాయి. సర్వే సక్రమంగా జరిగేలా చూడాలి. 80వేల నుంచి 90వేల మంది ఎన్యుమరేటర్లు జనగణనలో పాల్గొంటారు. ఎవరూ దీన్ని రాజకీయం చేయొద్దు. అపోహలు, ఆటంకాలు సృష్టించడం మంచిది కాదని నిరంజన్ అన్నారు. సర్వేకు వచ్చే సిబ్బందికి సమగ్రమైన వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ కులగణన అనేది ఎక్స్ రే మాత్రమే కాదని.. హెల్త్ చెకప్ లాంటిందని కూడా సీఎం రేవంత్ అభివర్ణించారు.

# ప్రజాపాలన అంటే ప్రతిపక్షం గొంతు నొక్కడమా?

(మొదటి తరువాయి)

చేశారు. ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. తమ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తోపాటు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడాన్ని హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. పేదల ఇండ్లు ఎందుకు కూలగొట్టారని ప్రశ్నించినందుకు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం హేయమైన చర్య అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనపై తన కుటుంబ సభ్యులతోపాటు పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టినంత మాత్రానా భయపడేది లేదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హన్వాడ మండల కేంద్రంలో 60, 70 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టేందుకు జాబితాలు సిద్ధం చేసినట్టు తెలిసిందని ఏ ఒక్కరూ భయపడవద్దని మీకు అండగా మేమున్నామని భరోసా ఇచ్చారు. వరద భాస్కర్ ఇంటికి పోతే అతనిని పోలీస్ వాళ్లు కొట్టారని బాధపడితే అడుగుదామని పోతే సీఐ లేరంటే కింద కూర్చున్నాం.. దానికి కూడా కేసు నమోదు చేసారా అంటూ ప్రశ్నించారు. కూలగొట్టిన దివ్యాంగుల ఇండ్లను కట్టివ్వమని కోరినం అదికూడా తప్పా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. అప్పన్నపల్లి బ్రిడ్జి నిర్మాణం రెండేండ్లలో పూర్తి చేశాం, పేదలకు మెరుగైన వైద్యం అందించాలని పెద్ద దవాఖాన నిర్మాణం చేశాం. వీటిపై అసత్య ప్రచారాలతో ఎన్నికల్లో ఓడించారు. ఇప్పటికీ అదే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. పేదల పక్షాన అడుగుతున్న వారిపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమాల్లో అనేక కేసులు నమోదు చేసినా జంకలేదు. ఇప్పుడు మీరు పెట్టే కేసులకు బెదిరిపోతామా.. మీ బండారాన్ని బయటపెట్టేందుకు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అధికారులు, పోలీసులు కూడా గుర్తెరిగి ప్రవర్తించాలని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.

# ప్రచారం కోసమే తెలంగాణ సీఎం మార్పు

(మొదటి తరువాయి)

మీడియాతో మంత్రి మాట్లాడుతూ... కేవలం ప్రచారం కోసం ఇలాంటి వ్యాఖ్యాలు చేస్తున్నారని కొట్టి పారేశారు. సంక్రాంతి పండగ ముందు సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి త్వరగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇకపోతే తెలంగాణ సీఎం మార్పు ఉండదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వానికి పీరియడ్ ఇంకా నాలుగేండ్ల ఒక నెల ఉందని.. పూర్తి కాలం రేవంత్ రెడ్డినే సీఎంగా ఉంటారని తెలిపారు. ప్రతిపక్షాలు ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏమైనా చిన్న చిన్నవి ఉంటే అవి టీ కప్పులో తుఫాను మాత్రమే అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. మంత్రి ఇంకా మాట్లాడుతూ.. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోస్తామన్నారు. గ్రామ సభలు పెట్టి ఇండ్లను మంజూరు చేస్తామని.. నాలుగు విడతల్లో 5 లక్షలు పేమెంట్ చేస్తామన్నారు. ఫౌండేషన్ లెవల్‌కు లక్ష, లెంటల్ లెవల్‌కు 1.25 లక్షలు, స్లాబ్ లెవల్‌కు 1.75 లక్షలు, పూర్తి అయ్యాక లక్ష చెల్లిస్తామన్నారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం ఉంటుందన్నారు. సొంత స్థలంలో ఇండ్ల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఆ తర్వాత ప్రభుత్వం స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతామన్నారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసి నిర్మాణం మొదలు పెట్టిన ఇండ్లకు కూడా సహాయం చేస్తామన్నారు. ఈ నెల 20లోపు ఇందిరమ్మ కమిటీలు లబ్దిదారుల జాబితాను పంపిస్తాయన్నారు. నెలాఖరుకు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి అవుతుందని వెల్లడించారు.

# దేశవ్యాప్తంగా కులగణన జరగాల్సిందే

(మొదటి తరువాయి)

తెలుసుకుంటారని చెప్పారు. గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ.. 'సీఎం రేవంత్ రెడ్డి ఉండగా మళ్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రస్తావన ఎందుకు వస్తుందన్నారు. తెలంగాణ ప్రజల నమ్మకానికి అనుగుణంగా మేం ప్రజా పాలన అందిస్తున్నం. బీజేపీలో మహేశ్వర్ రెడ్డికి గౌరవం లేదు. ఆయనకు అక్కడ కనీసం సీటు కూడా లేదు. కిషన్ రెడ్డికి, మహేశ్వర్ రెడ్డికి పచ్చి గడ్డి వేస్తే భగ్గుమంటుందని అంటారు. పక్క పార్టీల గురించి మేం మాట్లాడం. కాంగ్రెస్ లో ఉన్న ప్రజాస్వామ్యం.. స్వేచ్ఛ వేరే పార్టీలో ఉండదు. ప్రధాని మోదీ ఇస్తానన్న సంక్షేమ పథకాలు.. ఉద్యోగాలు ఏవి..? సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీ పేటెంట్. పీసీసీ తరుపున అన్ని పార్టీలను పిలిచి ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహించి సలహాలు తీసుకుంటాం. కుల గణన సర్వే ఎక్కడ బ్రేక్ లేకుండా జరగాలి అనేదే ప్రభుత్వం ఆలోచన. కేసీఆర్ కి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదఅని ప్రశ్నించారు.

# 25నుంచి పార్లమెంట్ సమావేశాలు

(మొదటి తరువాయి)

పతిపాదనపై ఈ శీతాకాల సమావేశాల్లో కీలకంగా చర్చించనున్నారు. వక్ఫ్ సవరణ బిల్లు 2024కు కూడా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోద ముద్ర పడే అవకాశం ఉంది. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదన, వక్ఫ్ సవరణ బిల్లు.. ప్రధానంగా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ రెండు అంశాల చుట్టూనే వాడీవేడిగా సాగనున్నాయి. 'వన్ నేషన్ -వన్ ఎలక్షన్' ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఇప్పటికే ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికను మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. జమిలి ఎన్నికల నిర్వహణ కోసం 18 రాజ్యాంగ సవరణలను ఈ హైలెవల్ కమిటీ సిఫార్సు చేసింది. కాగా, వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పార్లమెంట్‌లో బిల్లును అడ్డుకుంటామని 15 విపక్ష పార్టీలు ఇప్పటికే హెచ్చరించాయి.దేశంలోని ఓటర్లు అందరూ లోక్ సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒకేసారి ఓటు హక్కును వినియోగించు కోవడం. కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రతినిధులను ఎన్నుకునేందుకు ఒకే సమయంలో కాకపోయినా... ఒకే ఏడాదిలో ప్రజలు ఓటేస్తారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంబీబీఎస్ సాధించిన అజయ్ కుమార్ కు సన్మానం



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:**
మండలంలోని కునూరు గ్రామంలో 2021-22 సంవత్సరంలో పదవ తరగతి కునూరు ఉన్నత పాఠశాల నుండి పూర్తి చేసి ఇంటర్మీడియట్ సైన్స్ గ్రూప్ తో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాలలో చదివి నీట్ జాతీయ పరీక్ష ద్వారా ప్రభుత్వ నిర్మల్ మెడికల్ కాలేజీ లో ఎంబీబీఎస్ సీట్ సాధించిన ఇళ్ళందుల అజయకుమార్ ను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వేజ్, ఉపాధ్యాయులు గిరిజాకుమారి, స్వరూపరాణి, విజయశ్రీ, కవిత, అనిల్ కుమార్, అలీ, రాథోడ్, రాంబాబు,విజయకుమార్, గ్రామస్తుడు రాజిరెడ్డి ఘనంగా సత్కరించి అభినందించారు.

# పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో స్వాములకు అన్నదానం ప్రారంభం

-ప్రారంభించిన రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :**
తెలంగాణా రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన దేవాలయంగా కీర్తించబడుతున్న పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వాములకు నిత్యాన్నదానం ప్రారంభించారు.శనివారం దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్,రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్,కమిటీ సభ్యులు కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు.అన్నదాన కార్యక్రమం 2025 సంవత్సరము జనవరి 1 వ తేదీ వరకు జరుపుతారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంపలి సత్యనారాయణ, బందెల శ్రీనివాస్,మిరియాల కమలాకర్,కనగాల రాంబాబు,మేడిద సంతోష్ గౌడ్,కాల్వ భాస్కర్ రావు,బండి లక్ష్మణ్, శంకర్ మని,బీవీఆర్,వేమారెడ్డి, బిఎన్.చారి,ఎన్ పి.చారి,తదితరులు పాల్గొన్నారు.

# క్యాట్ ఒలంపియాడ్ లో పెనుగం చిప్రోలు శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ.




**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
ఎన్టీఆర్ జిల్లా.... పెనుగంచిప్రోలు... పెనుగంచిప్రోలు శ్రీ చైతన్య విద్యార్థులు క్యాట్ ఒలంపియాడ్ పరీక్షల్లో సత్తా చాటారు, క్యాట్ ఫెస్టివల్ పరీక్షకు 176 మంది విద్యార్థులు హాజరుకాగా, 143 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్,మెరిట్ సర్టిఫికెట్స్ సాధించి సెకండ్ లెవల్ కు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు అభినందించారు, విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్య క్రమశిక్షణ దిశగా అడుగులు వేస్తున్నామని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఏజిఎం మురళీకృష్ణ, ఆర్ఐ వినోద్ కుమార్, డీన్ కౌసల్య దేవి, సి బ్యాచ్ ఇంచార్జ్ నాగుల మీద మరియు టీచర్లు పాల్గొన్నారు.

# డిసిఎంఎస్ కొత్వాలకు ఘన సన్మానం

-సుజాతనగర్ కాంగ్రెస్ శ్రేణులు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :**
సుజాతనగర్ లో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సన్మానించారు. సుజాతనగర్ లో కాటన్ జిన్నింగ్ మిల్లులో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన డీసీఎంఎస్ చైర్మన్,రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్,కమిటీ సభ్యులు కొత్వాల శ్రీనివాసరావు ను మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్,కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే హన్మంతరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్,కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు మండే వీర హనుమంతరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం మోహన్ రావు, చిమట నాగేశ్వరరావు,లోశెట్టి నాగార్జున,పైడా రాజేంద్రప్రసాద్, మడిపల్లి శ్రీను,అజ్మీర, బైరు సాంబయ్య, కోరబోయిన నాగేశ్వరరావు,భాస్కర్ రని రామరాజు,షేక్ సత్తార్, మియా కోమారి రవీందర్,గుగులోతు కోటేష్,ఉండేటి శాంతివర్ధన్,తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ
-ప్రాథమిక టీచర్లను ఎన్యుమరేటర్ లుగా నియామకం
-నవంబర్ 5 నాటికి హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి
-ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖమ్మం జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ అన్నారు.శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని తహసీల్దార్లు,ఎంపీడీఓ లు,ఎం.ఈ.ఓ లు,సంబంధిత అధికారులతో వీడియో సమావేశం ద్వారా ఇంటింటి సర్వే సన్నద్ధత పై,ధాన్యం,పత్తి కొనుగోళ్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రాథమిక పాఠశాల టీచర్లను ఎన్యుమరేటర్ లుగా వినియోగించాలని,ప్రాథమిక పాఠశాలలు ఉదయం ఒక పూట మాత్రమే పని చేయాలని,మధ్యాహ్నం నుంచి టీచర్లు ఎన్యుమరేషన్ లో పాల్గొనేలా చూడాలని అన్నారు.సెలవు రోజుల్లో పూర్తి స్థాయిలో ఎన్యుమరేషన్ జరిగేలా ఉండాలని అన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లను మండలాల వారీగా 10 శాతం రిజర్వ్ తో సహా వెంటనే నియమించి,వారికి శిక్షణ అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ప్రతి సూపర్ వైజర్ పరిధిలో ఒక రిజర్వ్ బృందం ఉండాలని అన్నారు.ప్రతి ఎన్యుమరేటర్ తన పరిధిలో 150 ఇండ్లు ఎక్కడ ఉన్నాయో చూసి,ఇంటి పైన స్టిక్కర్ అతికించాలని,హౌస్ లిస్టింగ్ ప్రక్రియతో స్టిక్కరింగ్ కూడా జరగాలని అదనపు కలెక్టర్ సూచించారు.నవంబర్ 5 నాటికి హౌస్ లిస్టింగ్ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.నవంబర్ 6,7తేదీలలో రెండవ దఫా ఎన్యుమరేటర్ లకు, డేటా ఎంట్రీ బృందాలకు శిక్షణ నిర్వహించాలని అన్నారు.ఒక సూపర్ వైజర్ పరిధిలో కనీసం 3గురు డేటా ఎంట్రీ ఆపరేటర్ లు నియమించాలని, అవసరమైన పక్షంలో స్థానికంగా ఉన్నవారిని ఎంపిక చేసుకోవాలని ఆదనపు కలెక్టర్ అన్నారు.ఖమ్మం జిల్లాలో ఉన్న సరిహద్దు మండలాల పరిధిలో చెక్ పోస్టుల వద్ద అధికారులకు డ్యూటీలు కేటాయించాలని అన్నారు.జిల్లాలో 5 మండలాల పరిధిలో ఉన్న 9 పత్తి కొనుగోలు కేంద్రాలను సంబంధిత తహసిల్దార్ లు సందర్శించి రిపోర్ట్ అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లా వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ఓపెన్ చేయాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో అవసరమైన పరికరాలు ఉండేలా జిల్లా మార్కెటింగ్ అధికారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు.గన్ని సంచుల లభ్యత పరిశీలించి అవసరమైన గన్ని సంచులు ఆర్డర్ పెట్టాలని అన్నారు.ధాన్యం కొనుగోలు,ఎన్యుమరేషన్ లో ప్రజలకు ఏదైనా ఇబ్బందులు ఉంటే 1077 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని,దీనిపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ,సిపిఓ ఏ. శ్రీనివాస్,డి.ఈ.ఓ.సోమశేఖర శర్మ, డి.ఆర్.ఓ.రాజేశ్వరి,ఆర్డీఓ లు,డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, నియోజకవర్గ ఇన్చార్జి అధికారులు, మునిసిపల్ కమిషనర్ లు,ఎంపీఓలు, ఎం.ఎస్.ఓ. లు,సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.

# మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఆర్థికంగా ఎంత ఇబ్బంది ఉన్నా కూడా తల తాకట్టు పెట్టయినా సరే ఇందిరమ్మ ఇండ్లను పూర్తిచేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మా ప్రభుత్వానికి చాలా ప్రతిష్టాత్మకము రాష్ట్రంలో ఈనెల 5, 6 తేదీల నుంచి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక 15రోజుల్లో గ్రామ కమిటీల ద్వారా ఎంపిక పూర్తి చేసి ఆ వెంటనే జాబితాల ఖరారు.ఇది నిరంతర ప్రక్రియ గ్రామాలలో ఇందిరమ్మ కమిటీల ఎంపికే ఫైనల్ ఇండ్లు మహిళల పేరిటే మంజూరు.లబ్దిదారులే సొంతంగా ఇండ్లు నిర్మించుకునే అవకాశం కల్పిస్తున్నాం.ఎటువంటి రాజకీయ జోక్యం ఉండదు. నిరుపేదలకు తొలి ప్రాధాన్యత పేదరికమే ప్రామాణికంగా లబ్దిదారుల ఎంపిక లబ్దిదారుల ఎంపికలో ప్రత్యేక యాప్ దే కీలకపాత్ర,అందుకే ఇంత సమయం పట్టింది ఆధార్తో సహా అన్నివివరాలు యాప్ లో పొందుపరుస్తారు 4 రాష్ట్రాలలోని ఇండ్ల నిర్మాణానికి సంబంధించి వివరాలు సేకరించి ముందుకు వెళ్తున్నాం.ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి డిజైన్లు ఉండవు, లబ్దిదారుల ఇష్టం మేరకు ఇల్లు నిర్మించుకోవచ్చు కనీసం 400 చదరపు గజాలు తగ్గకుండా లబ్దిదారుడు ఇల్లు నిర్మించుకోవాలినాలుగు దశల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిర్మాణ దశల వారీగా లబ్దిదారులకు చెల్లింపులు. పునాదికి లక్ష, గోడలకు లక్షా 25వేలు, శ్లాబ్కు లక్షన్నర, పూర్తయితే లక్ష రూపాయిల చొప్పున చెల్లింపుబ్యాంకు అకౌంట్ ద్వారానే చెల్లింపులు,కేంద్రం ఇచ్చే నిధులను తీసుకొని మిగిలిన మొత్తాన్ని రాష్ట్రం భరిస్తుంది.నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మిస్తాం ప్రతి నియోజకవర్గంలో కనీసం 3500 ఇండ్లు నిర్మించేలా చూస్తాం.ఇండ్లలో తప్పనిసరిగా వంటగది,బాత్రూం నిర్మించుకోవాలి ప్రతి మండలంలో కనీసం ఒకరు లేదా ఇద్దరు ఎఈ లు ఉండేలా చర్యలు,, 16 శాఖలకు చెందిన వారిని సమీకరించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ బాధ్యతలు అప్పగిస్తాం.ఒకే గొడుగు నీడన ఇంజనీర్ల పర్యవేక్షణలో ఇండ్ల నిర్మాణం జరిగేలా చర్యలు ప్రభుత్వం తరపున 5 లక్షల సాయం ఇస్తాం,లబ్దిదారులు ఆర్థిక పరిస్దితి బట్టి ఇంకా కట్టుకోవచ్చు దేశంలో తెలంగాణ మాత్రమే ఇంతటి భారీ గృహ నిర్మాణం చేపట్టి, 5 లక్షల సాయం అందిస్తోంది.గత ప్రభుత్వంలో నిలిచిపోయిన సుమారు 600 -800 ఇండ్ల నిర్మాణానికి కూడా సహకరిస్తాం తొలి విడత గా సుమారు 28 వేల కోట్ల రూపాయిల వరకు కోట్లు ఖర్చు కావచ్చుసుమారు 7,740 కోట్ల రూపాయిలను ఇందిరమ్మ ఇండ్లకు బడ్జెట్లో కేటాయించాం.అవసరమైన నిధుల కోసం కేంద్రాన్ని కోరుతాం,నిధులను వివిధ మార్గాలద్వారా సమీకరిస్తాం.పునాది పూర్తయిన వెంటనే తొలివిడత నిధుల విడుదల, నిర్మాణాలు జరిగేలోగా మళ్లీ బడ్జెట్లో నిధుల కేటాయింపు జరుగుతుంది స్మార్ట్ కార్డుల ఆధారంగా లబ్దిదారుల ఎంపిక, అర్హులైన వికలాంగులకు ప్రాధాన్యత ఇస్తే మంచిదే. గ్రామ కమిటీలదే తుది ఎంపిక నందనవనం, మంకాల్ ఇండ్ల సమస్యకు త్వరలో పరిష్కారం ,అధికారులకు ఆదేశాలు ఇండ్ల స్థలాలు లేనివారికి 2 వదశలో స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తాం. కేంద్రప్రభుత్వ నిబంధనల ప్రకారం 75 నుంచి 80 గజాల స్థలాన్ని సమకూర్చి ఇస్తాంఎక్కడైనా కొత్తగా ఇందిరమ్మ కాలనీలు ఏర్పడితే కరెంట్, రోడ్లు , డ్రైనేజ్ తదితర మౌళిక వసతులను ప్రభుత్వమే సమకూరుస్తుందిగత ప్రభుత్వం మూసివేసిన హౌసింగ్ శాఖను పునరుద్ధరించాము. ఎన్నికల వరకే రాజకీయాలు, ఎలాంటి భేషజాలకు పోవడంలేదుకంద్రం ఎంతిచ్చినా తీసుకుంటాం,ఏమీ ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తాం,మాకు ఇగోలు లేవుగత ప్రభుత్వం ధనిక రాష్ట్రమని చెప్పి కేంద్రాన్ని ఇండ్లు అడగలేదుడబుల్ బెడ్ రూం ఇండ్లలో నీళ్లు, కరెంట్, డ్రైనేజ్ వంటి వసతుల్లేవు. మేము అవన్నీ కల్పించి లబ్దిదారులకు అప్పగిస్తున్నాం.2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతంలో 19.36 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడం జరిగింది.మరో నాలుగేళ్ల రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రిరాష్ట్రంలో సిఎం మార్పు అనేది ఉండదు,మరో నాలుగు సంవత్సరాల ఒక నెల రేవంత్రెడ్డే ముఖ్యమంత్రిగా కొనసాగుతారు. కాంగ్రెస్ పార్టీ రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ఎవరనేది అధిష్టానం నిర్ణయిస్తుంది. ప్రతిపక్షం కాబట్టి ఏదో ఒకటి మాట్లాడాలని మాట్లాడుతోందన్నారు.

# మూటకొండూరు మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

-ప్రారంభించిన ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో వంగపల్లి పిఎసిఎస్ ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండా పాండురంగం గౌడ్, వంగపల్లిపిఎసిఎస్ వైస్ చైర్మన్ ఎగిడి బాలయ్య, మోటకొండూర్ వ్యవసాయ అధికారి రమాదేవి, చందేపల్లి ఏఈఓ శివాని, వంగపల్లి పిఎసిఎస్ సెక్రటరీ నల్ల బద్రా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు భూమండ్ల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి బాల్ద రామకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుగ్గ కొమురయ్య,బాల్ద మధు, గవ్వల సిద్ధులు, బండి నరసయ్య, భూమండ్ల బుచ్చందర్, బాల్ద వెంకటేష్, బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ,మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**-జేఏసీ నాయకులు మిద్దెపాక రవీందర్...**



**తెలంగాణ ప్రతినిధి/ వర్ధన్నపేట :** ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ నవంబర్ 4న హసన్పర్తి కేఎల్ఎన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించే మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనాన్ని పార్టీలకు, సంఘాలకు అతీతంగా ఉద్యోగులు,మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మాదిగ,మాదిగ ఉప కులాల జేఏసీ నాయకులు మిద్దెపాక రవీందర్ పిలుపునిచ్చారు.శనివారం ఐనవోలు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని ఏడుగురి జడ్జీలతో కూడిన ధర్మాసనం తీర్పునిచ్చిందన్నారు.తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఏబిసిడి వర్గీకరణ అమలు చేస్తామని చెప్పారు.మొన్నటి ఉద్యోగ నోటిఫికేషన్ లో కూడా స్పెషల్ ఆర్డినెన్స్ తీసుకువచ్చి నియామకాలు చేపడతామని చెప్పారు కానీ స్పెషల్ ఆర్డినెన్స్ తీసుకురాకుండానే ఏబిసిడి వర్గీకరణ అమలు చేయకుండా నియామకాలు చేపట్టారు. దీనివల్ల రాష్ట్రంలో ఉన్న మాదిగ,మాదిగ ఉపకులాల నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకుండా అన్యాయం జరిగిందన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరుతూ పార్టీలకు సంఘాలకు అతీతంగా వరంగల్ ఉమ్మడిజిల్లాలో ఉన్నటువంటి మేధావులు,విద్యార్థులు నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఏబిసిడి వర్గీకరణను అమలుపరచుకునేంతవరకు మిలిటెంట్ పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సభను జయప్రదం చేయుటలో ఐనవోలు మండల ప్రజలు ముందుండాలని అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు జన్ను రాములు జన్ను నరసయ్య, వల్లందాస్ కుమార్ మారపల్లి ఎల్లయ్య కంచర్ల మహేష్ బరిగల స్వామి,బరిగల స్వామి మంద రవీందర్ కట్కూరి శరత్ బాబు తాటికాయల కొమురయ్య,తాటికాయల స్వామి,అయితే మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ నాయక్ పార్థీవ దేహానికి నివాళులర్పించిన

**-నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి...**




**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :** నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామానికి చెందిన బానోత్ అమ్మ నాయక్ అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, అమ్మ నాయక్ పార్థీవ దేహాన్ని సందర్శించి,పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయికృష్ణ,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,బొల్లికొండ గ్రామ మాజీ సర్పంచ్ బానోతు శ్రీధర్ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షుడు చంద్ర నాయక్, దప్పు వెంకన్న, భీష్మ చారి, బొల్లికొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ చైర్మన్ ప్రమాణ స్వీకారం నవంబర్ 6న!



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.** ఏపీలో టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు ప్రమాణ స్వీకారం చేసే ముహూర్తం ఖరారు అయింది. తిరుమలలో ఈ నెల 6వ తేదిన టీటీడీ పాలకమండలి చైర్మన్ గా ఆయన ప్రమాణ స్వీకారం ఉంటుంది. 29 మంది సభ్యులతో నూతన పాలకమండలిని నియమిస్తూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది..ఇక తిరుపతి ఎమ్మెల్యే సభ్యత్వంపై అనిశ్చితి కొనసాగుతోంది.

# ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా న్యూఢిల్లీ



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.** ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా న్యూఢిల్లీ దేశ రాజధాని న్యూఢిల్లీ ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. దీపావళి వేడుకల అనంతరం ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్‌సీఆర్) 388 పాయింట్లతో ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో నిలిచినట్టు స్విస్ సంస్థ ఐక్యూ ఎయిర్ శుక్రవారం వెల్లడించింది. దీపావళి సందర్భంగా టపాసుల వినియోగంపై ప్రభుత్వం పలు ఆంక్షలు విధించినప్పటికీ ప్రజలు పెద్దగా పట్టించుకోకుండా విచ్చలవిడిగా వాటిని కాల్చారు.

# నేటి నుంచి శ్రీశైలంలో కార్తీక మాసోత్సవాలు



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.** నేటి నుంచి శ్రీశైలంలో కార్తీక మాసోత్సవాలు శ్రీశైల క్షేత్రంతోపాటు శైవ క్షేత్రాల్లో నేటి నుంచి కార్తీక మాసోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలకు ఆయా ఆలయాల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీశైలంలో భక్తులకు వసతి, దర్శనం, ప్రసాదాల విక్రయం, పారిశుధ్యం, కార్తీక సోమవారాల్లో లక్ష దీపోత్సవం, పుష్కరిణి హారతి, 15న కార్తీక పౌర్ణమి రోజున పుణ్యహారతి, జ్వాలా తోరణం, పుష్కరిణి హారతి మొదలైన కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి.

# ధాన్యం వివరాలను జాప్యం చేయకుండా ట్యాబ్ ఎంట్రీ చేయాలి...





**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**తరంగాలు/నల్గొండ ఆర్సీ:** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను జాప్యం చేయకుండా ట్యాబ్ ఎంట్రీ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.శనివారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,అలాగే ఇదే మండలం అంతాయ గూడెం వద్ద ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ రెండు కేంద్రాలలో రైతులు, కేంద్రం నిర్వాహకులు, కూలీలు,హమాలీలతో ఆమె ధాన్యం సేకరణకు సంబంధించిన ముఖాముఖి మాట్లాడారు.వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు నాగయ్యతో మాట్లాడుతూ ఎన్ని రోజుల క్రితం ధాన్యాన్ని తీసుకువచ్చారని ?అడగగా,వారం రోజుల క్రితం ధాన్యం తేవడం జరిగిందని ,తేమ ఎక్కువగా ఉన్నందున ఇక్కడే ఆరబెట్టుకుంటున్నట్లు రైతు జవాబు ఇవ్వగా,తిరిగి వర్షం వచ్చే అవకాశం ఉన్నందున వెంటనే ధాన్యం కొనుగోలు చేసి పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో ఎంత మంది హమాలీలు ఉన్నారని? అడగగా, కాంట్రాక్టర్ మాట్లాడుతూ 45 మంది ఉన్నారని తెలిపారు. అనంతరం కలెక్టర్ అంతాయ గూడెం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఎంతమంది రైతులు ధాన్యం తీసుకువచ్చారని ప్రశ్నించగా? 60 మంది రైతులు వచ్చారని, 30 కాంట ఏర్పాటు చేయడం జరిగిందని, రోజు ఒక లారీ లోడుకు సంబంధించిన దాన్యం కేంద్రానికి వస్తున్నదని, ఇప్పటివరకు 500 ట్రక్ షీట్లు పంపించడం జరిగిందని తెలిపారు.అయితే వాటికి సంబంధించి ఇంకా ట్యాబ్ ఎంట్రీ చేయకపోవడంపై ధాన్యం అమ్మిన రైతులకు ప్రభుత్వం రెండు రోజుల్లోనే డబ్బులు జమ చేస్తున్నదని, అందువల్ల ఆలస్యం చేయకుండా ట్రక్ షీట్లు వాపస్ తెప్పించుకొని ట్యాబ్ ఎంట్రీలను ఎప్పటికప్పుడు వేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఈ కొనుగోలు కేంద్రం ద్వారా కొన్న ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం చెత్త,చెదారం,మట్టి పెల్లలు లేకుండా శుభ్రంగా మిల్లులకు పంపించాలని చెప్పారు.కూలీలతో ఆమె మాట్లాడుతూ ఎక్కడినుండి వచ్చారని? అడగగా బీహార్ నుండి వచ్చినట్లు తెలిపారు. తెలంగాణలో ప్రజలు పూర్తిగా ధాన్యం భోజనం పైన ఆధారపడి ఉంటారని, అందువల్ల ఎలాంటి తాలు, మట్టి పెల్లలు తేమ వంటివి లేకుండా ధాన్యాన్ని శుభ్రం చేసి పంపించాలని ఆమె కూలీలకు సూచించారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ , తహసిల్దార్ ,కేంద్రం నిర్వాహకులు, కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఓరుగల్లులో మొట్ట మొదటి అతి ఖరీదైన బిఎండబ్ల్యూ ఎక్స్ఎం కారు

**-ప్రముఖ వ్యాపార వేత్త నంబర్ వన్ శ్రీధర్ కారుకు ఒకటో నంబర్**





**హనుమకొండ,02నవంబర్:** హనుమకొండ పట్టణ కేంద్రానికి చెందిన జి .శ్రీధర్ రావు ( నంబర్ వన్ శ్రీధర్) అనే వ్యాపారవేత్త నాలుగు కోట్ల 80 లక్షల విలువ గల బీఎండబ్ల్యూ ఎక్స్ఎం ఇంపోర్టెడ్ సిబియు కారు ఫస్ట్ ఇన్ తెలంగాణలో ఖరీదు చేశారు.కాగా ఈ కారుకు శనివారం వరంగల్ ఆర్టిఓ కార్యాలయంలో టీజీ 24 ఏ 1 గా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.ఇంత ఖరీదైన కారును చూసి వాహనదారులు మురిసిపోయారు. తనకు అత్యంత ఆత్మీయ మిత్రుడైన వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్,సిలువేరు శ్రీధర్ లు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపి, శాలువా పుష్ప గుచ్చం అందజేసి సత్కరించారు. తెలంగాణలో మొదటి కారును ఖరీదు చేసినందుకు, మొదటి నెంబర్ తో రిజిస్ట్రేషన్ చేసుకున్నందుకు వారు సంతోషం వ్యక్తం చేశారు.రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చిన పలువురు వాహనదారులు ఈ కారుతో సెల్ఫీలు దిగడానికి పోటీలు పడ్డారు. నగరంలో ఈ కారు రోడ్ల మీద పరుగులు తీస్తూ ఉండడంతో పలువురు వాహనదారులు మంత్రముగ్ధులయ్యారు.

## రూ.42,362 కోట్లతో విజయవాడ, విశాఖల్లో మెట్రో రైల్ ప్రాజెక్ట్.



**తరంగాలు/ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
ఏపీలో విజయవాడ మరియు విశాఖలలో మెట్రోరైలు ప్రాజెక్టులను చేపట్టేందుకు 2024 ధరల ప్రకారంరూ. 42,362 కోట్లు సమకూర్చాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఏపీ పునర్విభజన చట్టం-2014 ప్రకారం మెట్రోరైలు ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రమే నిధులివ్వాలని, రెండు నగరాల్లో కలిపి 258 ఎకరాల భూ సేకరణకు అయ్యే రూ. 2,799 కోట్లు మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని తెలిపింది.

## మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ పై వాసిరెడ్డి పద్మ ఫిర్యాదు

**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ పై పోలీసులకు మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ ఫిర్యాదు చేశారు. అత్యాచార బాధితుల విషయంలో మాధవ్ అసభ్యకరంగా మాట్లాడారని ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విజయవాడ సీపీ రాజశేఖర్ బాబుకు కంప్లైంట్ చేశారు. ఇందుకు సంబంధించిన సాక్ష్యాధారాలను కూడా ఆమె సీపీకి అందించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుపుతామని సీపీ ఆమెకు హామీ ఇచ్చారు. ఇకపోతే వైఎస్సార్‌సీపీకి మాజీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తాను ఏ పార్టీలో చేరాలనేది ఇంకా



నిర్ణయం తీసుకోలేదని స్పష్టం కూడా చేశారు. తాను రాజకీయాల్లో కచ్చితంగా కొనసాగుతానని చెప్పారు. వైఎస్సార్‌సీపీ అధిష్టానం ఇటీవల తీసుకున్న నిర్ణయంతో ఆమె రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వాసిరెడ్డి పద్మ ఏపీ సార్వత్రిక ఎన్నికలకు ముందు మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇటీవల వైసీపీ మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను జనసేన పార్టీలో చేరిన విషయం తెలిసిందే. దీంతో ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షుడు పదవి ఖాళీ అయింది. ఆ పదవి తనకు వస్తుందని ఆమె ఆశించారు. కానీ అలా జరగలేదు. ఎన్నికలకు ముందు కూడా ఎమ్మెల్యే సీటు ఇస్తారనే మహిళా కమిషన్ పదవికి రాజీనామా చేశారు. ఈ పరిస్థితుల దృష్ట్యా ఆమె వైసీపీకి రాజీనామా చేస్తూ జగన్‌పై కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు సిద్ధంగా ఉండాలి...






**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**తరంగాలు/నల్గొండ ఆర్సీ :**
ఈ నెల 6 నుండి నిర్వహించనున్న సామాజిక ,ఆర్థిక, విద్య, రాజకీయ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విషయమై శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు,సంబంధిత అధికారులతో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో అధికారులతో సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఆదేశాల ప్రకారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను సర్వే ఎన్యుమరేటర్లుగా తీసుకోవడం జరుగుతుందని ,ఇందుకుగాను జిల్లాలో ఉన్న ఎస్జిటి ఉపాధ్యాయుల జాబితాను తక్షణం సమర్పించాలని డిఈఓ ను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు జిల్లాలో మొత్తం 4000 మంది ఎన్యుమనేటర్లు అవసరం కాగా, సుమారు 2800 మంది టీచర్లు అందుబాటు లో ఉన్నారని, ఇదివరకు గుర్తించిన ఎన్యుమరేటర్లలో ప్రతిభ కలిగిన వారిని ముందుగా సర్వేకు నియమించి తక్కిన వారిని ఎన్యుమరేటర్లు గా తీసుకోవాలని, అంతేకాకుండా పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు,వివిధ శాఖలలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్లు,మెప్మా రిసోర్స్ పర్సన్లు,సిఆర్పిలు, తదితరులు అందరిని ఎన్యుమరేటర్లుగా తీసుకోవాలని చెప్పారు. అలాగే సర్వే నిర్వహించిన అనంతరం తక్షణమే డేటా ఎంట్రీ చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను ,సిస్టమ్స్ ను గుర్తించి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఎన్యుమరేటర్లకు ఇచ్చేందుకు తిరిగి గుర్తింపు కార్డులను తయారు చేయాలని,స్టిక్కర్లు అన్నిటిని మరోసారి ముద్రించి సిద్ధం చేసుకోవాల్సిందిగా ఆమె ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయులతో ప్రత్యేకించి ఎస్జిటి టీచర్లతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించనున్న దృష్ట్యా తిరిగి వారికి శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సిపిఓ వెంకటేశ్వర్లు,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఆర్డిఓ అశోక్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్,ఈడిఎం దుర్గారావు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కాగా అంతకుముందు రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల టీచర్లతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని,రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సర్వే ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ముందుగా ఇండ్ల జాబితా తయారు చేయాలని ,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై విస్తృత ప్రచారం కల్పించాలని, 6 తేదీ నుండి సర్వే నిర్వహిస్తున్న విషయం అన్ని పట్టణ ప్రాంతాలతో పాటు, గ్రామీణ ప్రాంతం వరకు చేరాలని,సర్వే వివరాల సేకరణ తర్వాత ఏకకాలంలో డేటాను కంప్యూటరైజేషన్ చేయాలని, ఎట్టి పరిస్థితులలో తప్పు వివరాలు డేటా ఎంట్రీ చేయకూడదని ఆయన ఆదేశించారు.

## ఘనంగా విమలభాను ఫౌండేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు.



**తరంగాలు/ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో:**
మాజీ ప్రభుత్వ విప్, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సతీమణి, విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం జగ్గయ్యపేట పట్టణంలోని వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజలు,జనసేన నాయకులు,కార్యకర్తలు, మహిళలు పాల్గొని విమలభాను తో కేకు కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాట ఇచ్చిన ప్రకారం విద్యా వాలంటరీకి ప్రతినెల గౌరవ వేతనం

**-కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో**




**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజు కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కంది అనిల్ కుమార్ రెడ్డి శ్వేతా రెడ్డి చైర్పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో నాంచారి పేట గ్రామానికి చెందిన విద్యా వాలంటర్ గంధ మల్ల మౌనికకి గౌరవ వేతనం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కంది చంద్రకళా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల మీద పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం మా ఫౌండేషన్ సేవలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్,ఉపాధ్యాయులు పి రజిత, సుజాత, జ్యోతి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో డైట్-కాస్మోటిక్ చార్జీలు పెంచిన సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**-విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు తినిపిస్తున్న కాంగ్రెస్ నాయకులు**

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కిసాన్ నగర్ రాధాకృష్ణ మూర్తి హాస్పిటల్ వద్ద ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాల రెసిడెన్షియల్ హాస్టల్ వద్ద పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ హాస్టల్లో గురుకులాలలో వివిధ విద్యా సంస్థలోని విద్యార్థినీ విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి విద్యార్థిని విద్యార్థులకు సీట్లు తినిపించుకుంటూ అభినందనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థుల బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు 7 ఏళ్లుగా డైట్ చార్జీలు పెంచకుండా అనేక ఇబ్బందులకు గురి చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలల్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో గతంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షునిగా విద్యార్థుల సమస్యల పట్ల పూర్తి అనుభవం





కలిగిన నాయకునిగా రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థుల సమస్యలు తెలుసుకొని 16 ఏళ్ళ తర్వాత విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచి గొప్ప మనసు చాటుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఏకంగా 40 శాతం డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచి 7,65,705 మంది విద్యార్థులకు మేలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేస్తున్నాం. వివిధ శాఖల ఆధ్వర్యంలోని హాస్టళ్లు, గురుకులాలు, ఇతర విద్యా సంస్థల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి నెలా చెల్లించే డైట్ మరియు కాస్మోటిస్ చార్జీలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రజా ప్రభుత్వం. డైట్ చార్జీలు బాలికలకు బాలురకు 3 నుంచి 7వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ. 950 నుంచి రూ. 1330కు పెంపు. 8 నుంచి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ. 1100 నుంచి రూ. 1540కు పెంపు. ఇంటర్ నుంచి పీజీ వరకు విద్యార్థినీ విద్యార్థులకు రూ. 1500 నుంచి రూ. 2100కు పెంపు. కాస్మొటిక్ చార్జీలు బాలికలకు 3 నుంచి 7వ తరగతి విద్యార్థినులకు రూ. 55 నుంచి రూ. 175కు పెంపు. 8నుంచి 10వ తరగతి విద్యార్థినులకు రూ. 75 నుంచి రూ. 275కు పెంపు. బాలురకు 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు రూ. 62 నుంచి 150కు పెంపు. 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ. 62 నుంచి రూ. 200కు పెంపు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎనగండ్ల సుధాకర్ కాంగ్రెస్ నాయకులు హేరేకర్ శ్రీనివాస్ దర్శన్ షానూర్ యువజన కాంగ్రెస్ నాయకులు భాస్కర్ ఉపేందర్ మహేందర్ ప్రభాకర్ విజయ్ నరసింహ లక్ష్మణ్ రాజు విద్యార్థినీ విద్యార్థులు స్వప్న గీత లావణ్య ఇందిరా మౌనిక మానస పుష్ప లత శ్రీవల్లి శ్రీలత తదితరులు పాల్గొనడం జరిగింది.

## రావిచెడ్ లో కాంగ్రెస్ కార్యకర్త మృతి

**కడ్తాల్ తరంగాలు**



మండల పరిధిలోని రావిచెడ్ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. రావిచెడ్ కు చెందిన కదిర్ (38) శుక్రవారం రాత్రి భోజనం చేసి ఇంట్లో నిద్రిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం వరకు డోర్ తీయక పోవడంతో కుటుంబ సభ్యులు డోర్ పగులగొట్టి చూడగా అప్పటికే కదిర్ మృతి చెంది వున్నాడు. గుండెపోటుతో మృతి చెంది ఉండవచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు. గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉన్న ఖదీర్ మృతితో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. ఖదీర్ మృతదేహానికి డిసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మాజీ సర్పంచి వితలయ్య గౌడ్, డాక్టర్ శ్రీనివాస్, స్థానిక నాయకులు నివాళి అర్పించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మూసిలో గల్లంతై మరణించిన చిన్నారుల కుటుంబాలను పరామర్శించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దీపావళి రోజున చేపలవేటకు వెల్లి వలిగొండ మూసీ లో గల్లంతై జీవన్ కిరణ్ మరణించడం జరిగింది.వారి ఇద్దరు చిన్నారుల కుటుంభాలను పరామర్శించి దైర్యం చెప్పిన కుంభంమృతి చెందిన చిన్నారుల కుటుంభాలకు50,000/ యభై వేల రుపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

## అక్రమంగా మొరం త్రవ్వకాలు జరిపితే చర్యలు తప్పవు

**-ఐనవోలు ఎస్ఐ శ్రీనివాస్**

**-అనుమతి లేకుండా మొరం తరలిస్తున్న 5 టిప్పర్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు**




**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మొరం త్రవ్వకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ఐనవోలు ఎస్ఐ శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం ఐనవోలు మండలంలోని పంతిని గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మొరం త్రవ్వకాలు జరిపి,నిల్వ చేస్తున్నారని సమాచారం మేరకు ఎస్ ఐ శ్రీనివాస్ నేత్రుత్వంలో పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ దాడులలో ఐదు టిప్పర్ లారీలను పోలీసులు స్వాధీనం చేసుకొని, వాహనాల యజమానులు,డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ వెల్లడించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి






**-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...**

**-ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి...**

**-రైస్ మిల్లుల వద్ద తాలు పేరుతో ఎటువంటి కోతులు విధించడానికి వీలు లేదు...**

**-ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...**

**తరంగాలు ప్రతినిధి /వరంగల్:**

జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని డా బి ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ చాలా ప్రతిష్టాత్మకమని,ఏ చిన్న సమస్య రాకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు.సన్నరకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు.దొడ్డు రకం,సన్న రకం ధాన్యాలను విడి విడిగా భద్రపరచాలని అన్నారు.తాలు పేరుతో కోతలు పెట్టొద్దని,కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని అన్నారు.రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని,రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని దాని వల్ల కొనుగోలు ప్రక్రియ సులభం అవుతుందని మంత్రి సూచించారు.జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని,వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు.రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని,జీఓపై చర్చించాలని అవగాహన,రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్లు సన్నద్ధం చేయాలని తెలిపారు.ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దు వద్ద పటిష్ఠ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం హనకొండ నుండి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా,హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య,ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ పాల్గొన్నారు.

## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు






**-వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా...**

**తరంగాలు ప్రతినిధి /వరంగల్:**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకం కింద వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు.శనివారం రాష్ట్ర పాఠశాల విద్య సంచాలకులు నరసింహారెడ్డి,రాష్ట్ర వయోజన విద్య సంచాలకులు ఉషారాణి తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉల్లాస్ పథకం కింద అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమ పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హనుమకొండ కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ నుండి హాజరై మాట్లాడుతూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ సిస్టం కింద వరంగల్ జిల్లాలో 19,808 మంది వయోజనులను అక్షరాసులుగా చేసే లక్ష్యం కాగా, సుమారు 1500 వయోజనులు ఇప్పటికే గుర్తించామని, ప్రతి ఐదుగురి వయోజనులకు ఒక వాలంటరీ చొప్పున వాలంటీర్ల ద్వారా వయోజనులను అక్షరాస్యులుగా చేయనున్నట్లు తెలిపారు. దీనికిగాను సంబంధిత శాఖల అధికారులతో జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేసి ప్రతి పక్షం రోజులకు ఒకసారి సమీక్షించనున్నట్లు తెలిపారు.ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత,ఆరోగ్య సంరక్షణ,కుటుంబ సంక్షేమం తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ఉల్లాస్ పథకం లక్ష్యమన్నారు. హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి గణేష్ మాట్లాడుతూ జిల్లాలో 19,250 నిరక్షరాశులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్, హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారులు జ్ఞానేశ్వర్,వాసంతి,వయోజన విద్య సంచాలకులు ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగనన కాదు..! 6గ్యారంటీల ఎగవేత గనన...!!

**-నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య**



**తరంగాలు /నర్సంపేట ఆర్సీ :**

ఇది బీసీ కులగనన కాదు... 6గ్యారంటీల ఎగవేత గనన అని నెక్కొండ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య అన్నారు.శనివారం నెక్కొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంఘని సూరయ్య, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, మాజీ జెడ్పిటిసి సరోజ హరికిషన్ నాయక్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్నటువంటి బీసీ కుల ఘనన సర్వే పై ప్రజల్లో భయాందోళన మొదలైందన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచే ఈ సర్వేలో వారి ఆస్తుల వివరాలు సేకరించడం ఎందుకని దీని వల్ల రేషన్ కార్డులను తీసివేసి ప్రభుత్వ పథకాలు ఎగొట్టే ఉద్దేశం కనబడుతుందని అన్నారు.నిజంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంటే తండాలలో హరిజన కాలనీలలో ఈ సర్వే చేయవలసిన అవసరం లేదు కదా దీని వెనుక ప్రజల యొక్క ఆర్థిక లావాదేవీలు తెలుసుకొని 6 గ్యారంటీల పథకాలను ఎగ్గొట్టే ఉద్దేశం స్పష్టంగా కనబడుతుంది. కాబట్టి ప్రభుత్వం ఈ సర్వేపై స్పష్టమైన హామీ ఇచ్చి ప్రజల్లో ఉన్న అపోహాలను తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,తాటిపల్లి శివకుమార్,మాజీ వైస్ ఎంపీపీ కర్పూరపు శ్రీనివాస్,మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమన్న,బొల్లెబోయిన విరస్వామి, కారింగుల సురేష్ గౌడ్,తోట సాంబయ్య,వాగ్య నాయక్,లింగ్య,తొపన పల్లి మాజీ సర్పంచ్ బల్ల వెంకన్న, మీడియా కన్వీనర్ మాతంగి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**

అక్రమంగా ప్రభుత్వ నిషేధిత గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య తెలిపారు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం 01.11.2024 న సాయంత్రం సమయంలో కిషంత్ నాయక్ (23) తండ్రి పరంష్య నాయక్, దుంగస?ల్ గ్రామం గజపతి జిల్లా అను వ్యక్తి ఒడిస్సా నుండి నవజీవన్ రైలు లో గంజాయి తీసుకొని అహ్మదాబాద్ కు వెళ్తున్న క్రమంలో పోలీస్ చెకింగ్ ఉందన్న భయంతో మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో దిగి వరంగల్ వైపు వెళ్తున్న క్రమంలో కేసముద్రం ఉప్పరపల్లి క్రాస్ నందు గుర్తు తెలియని వాహనం దిగి మరొక వాహనం కోసం ఎదురు చూస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు కేసముద్రం పోలీస్ పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో పోలీస్ పార్టీ ని చూసి సదరు వ్యక్తి పారిపోయే ప్రయత్నం చేయగా అతన్ని అదుపులోకి తీసుకొని పంచుల సమక్షంలో విచారించి తన వద్ద రెండు బాగులలో ప్రభుత్వ నిషేదిత 10కేజీ ల ఎండు గంజాయి సుమారు 2.5 లక్షల విలువగల ఎండు గంజాయి అక్రమంగా కల్గి ఉండగా అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందనీ సిఐ వివరించారు.ఇట్టి కేసులో ప్రతిభ కనబర్చిన రూరల్ సిఐ సర్వయ్యని,కేసముద్రం ఎస్సై మురళీదర్ ని మరియు స్టాఫ్ ను ఎస్పీ రామ్నాథ్ కేకన్ అభినందించారు.

## హైదరాబాద్‌లో కొత్త స్కైవాక్



**హైదరాబాద్, తరంగాలు**

ప్రయాణికుల సౌకర్యార్థం ప్రభుత్వం పరేడ్ గ్రౌండ్ మెట్రో స్టేషన్ వద్ద కొత్తగా స్కైవాక్ నిర్మించబోతుందని తెలుస్తోంది. ఈ మెట్రో స్టేషన్ మెట్రో జంక్షన్ కావడంతో అధిక సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు.ఫ్లైఓవర్ కారణంగా ప్రయాణికులు స్టేషన్ నుండి కిందకి వచ్చి రోడ్డు దాటాల్సి ఉంటుంది. అధిక రద్దీ ప్రాంతం కావడంతో ప్రయాణికుల సౌకర్యార్థం స్కైవాక్ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# గంగుల లక్ష్మీనర్సమ్మకు ఘన నివాళులు





**-పలువురు ప్రముఖులతో కలిసి గంగుల లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర...**





**తరంగాలు ప్రతినిధి /కరీంనగర్:**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సోదరులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పలువురు ప్రముఖులతో కలిసి స్వర్గీయ గంగుల లక్ష్మీనర్సమ్మకు ఘనంగా నివాళులర్పించారు. ఎంపీ రవిచంద్ర సమీప బంధువు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి లక్ష్మీనర్సమ్మ గత నెల 22వ తేదీన స్వర్గస్తులు అయ్యారు.ఆమె దశదిన కర్మకాండ శనివారం కరీంనగర్ కేఎస్ఎల్ కన్వెన్షన్ హాలులో జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు, వారి అన్నలు-వదినెలు కిషన్-శశిరేఖ, దేవేందర్-ఇందిర, తమ్ముడు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి, చెల్లెలు-బావ శీలం సత్యనారాయణ -లక్ష్మీ, సమీప బంధువులు సుంకర బాలకిషన్,ఇషంపల్లి వెంకటేశ్వర్లు లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.ఆమె కుమారులు సుధాకర్,వెంకన్న, కమలాకర్,కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యేలు భండారు లక్ష్మారెడ్డి,డాక్టర్ కల్వకుంట్ల సంజయ్,పాడి కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రులు వీ.శ్రీనివాస్ గౌడ్,రాజేశం గౌడ్,ఆర్టీసీ మాజీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్,తెలంగాణ రాష్ట్ర కేంద్ర సహకార బ్యాంక్ మాజీ ఛైర్మన్ కొండూరి రవీందర్ రావు, కరీంనగర్ నగర మేయర్ యాదగిరి సునీల్ రావు,మాజీ ఎమ్మెల్యేలు పుట్టా మధుకర్,పెద్ది సుదర్శన్ రెడ్డి,సుంకె రవిశంకర్, వైద్యారోగ్య మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ మాజీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పర్యాటక సంస్థ మాజీ ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్,బీసీ కమిషన్ మాజీ సభ్యులు కోతి కిశోర్ గౌడ్,మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, జెడ్పీ మాజీ ఛైర్ పర్సన్ తుల ఉమ తదితర ప్రముఖులు లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పూలుజల్లి నివాళులర్పించారు. ఈ కార్యానికి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గంగుల బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్దసంఖ్యలో హాజరై స్వర్గీయ లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అదేవిధంగా ఎంపీ రవిచంద్ర సన్నిహితులు, అనుచరులు మరికల్ పోత సుధీర్ కుమార్, ఆకుల రజిత్,తేళ్ల మురళీధర్,భేతి శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు చల్లా హరిశంకర్, జెన్నాయికోడే జగన్మోహన్, అలగల నరేందర్, తుంగపాటి మధు,బొమ్మరాతి వేణు, జెన్నాయికోడే చంద్రశేఖర్, ప్రవీణ్ రెడ్డి, నోసా నవీన్ తదితరులు లక్ష్మీనర్సమ్మకు నివాళులర్పించారు.అలాగే, గంగుల సమీప బంధువులు డాక్టర్ జే.ఏన్.వెంకట్-సునీత, బోరిగం విజయ్-మాధవి,వద్దిరాజు శ్రీనివాస్-శిల్ప, వద్దిరాజు నిఖిల్ చంద్ర,వద్దిరాజు నాగరాజు,వద్దిరాజు ప్రీతమ్, వద్దిరాజు గిరినందన్,వద్దిరాజు రమేష్ తదితరులు లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

# పండగ పూట ఐకెపి వివోఏ లకు జీతాలు



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
తెలంగాణ రాష్ట్రంలో ఐకెపి వివో ఏలు గా విధులు నిర్వహిస్తున్నాము అయితే ప్రస్తుతము మాకు నెల నెల వచ్చే జీతం 5,000 రూపాయలు ఇస్తున్నారు.అయితే ప్రస్తుతము క్రమం తప్పకుండా నెల నెల వేతనాలు పండగ పూట రావడం చాలా ఆనందంగా ఉందని, వినతులకు వెంటనే స్పందించిన మంత్రి సీతక్కకి మరియు సెల్ఫ్ సీఈవో కి కేసముద్రం వీవోఏ లు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రత్యేక చొరవ తీసుకొని మా కుటుంబాలకు పండగ పూట ఆనందంతో మా పిల్లాపాపలతో పండగ పూట ఆనందంగా దీపావళి జరుపుకుంటామని మండల అధ్యక్షుడు భూక్య నెహ్రూ నాయక్ తెలియజేశారు. అంతేకాకుండా మంత్రి సీతక్కను కలిసిన సందర్భంలో ప్రస్తుతము రాష్ట్ర మొత్తంలో వివో ఏ నెంబర్ లుగా పనిచేస్తున్నటువంటి మీరందరూ ఐక్యమత్యంతో ఉండాలని ఆ విధంగా మీరందరూ కార్యాచరణ రూపొందించుకొని మా వద్దకు వచ్చినట్లయితే ఇందిరమ్మ ప్రభుత్వంలో మీకు కూడా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.త్వరలో అన్ని వర్గాల నాయకులతో సంప్రదింపులు చేస్తున్నామను రాష్ట్రంలో జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడడానికి కార్యాచరణ కేసముద్రం నుండి మొదలు పెడుతున్నామని అందుకు సహకరిస్తున్నటువంటి అన్ని జిల్లాల అన్ని వర్గాల నాయకులతో చర్చలు జరుపుతున్నామని తెలియజేశారు అంతేకాకుండా ప్రభుత్వంలో అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారితో పాటు మీకు కూడా త్వరలో ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొని వెళ్లి మీ సమస్య పరిష్కారం చేసే విధంగా చూస్తాను అని అన్నారు మంత్రి గారి హామీ మేరకు దీపావళి పండగపూట మాకు పెండింగ్ లో ఉన్నటువంటి అన్ని నెలలకు జీతాలు జమ అయినాయి ఈ సందర్భంగా రాష్ట్రం మొత్తంలో పనిచేస్తున్నటువంటి ఐ కెవి వివోఏ 18,603 మంది తరపున రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని,ఇటీవల ప్రభుత్వం ప్రకటించినటువంటి కుల గణన లో తమని ఉపయోగించి కుల గణన చేసిన వారికి వచ్చే పారితోషకాన్ని కూడా మాకు అందించినట్లయితే సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి దొడ్డ అనసూయ, ముఖ్య సలహాదారులు కళావతి,సుశీల,రజిత,రమేష్, నిర్మల,లావణ్య, మహిబుబా, స్వర్ణలత,కన్య,సంధ్య, కవిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

**-ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి**



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయులను కోరారు. ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా కేసముద్రం మండలంలోని కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలను ఆయన సందర్శించారు.ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి ఓటరుగా ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని కోరారు.ఏ ఉపాధ్యాయ సంఘం అయితే ఉపాధ్యాయుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ సమస్యల సాధనలో ముందుంటుందో ఆ ఉపాధ్యాయ సంఘం అభ్యర్థిని ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరినారు. ఉపాధ్యాయ సమస్యలే ఎజెండాగా పిఆర్టియు గత శతాబ్ద కాలంగా ఉపాధ్యాయుల కోసం పనిచేస్తూ వస్తున్నదనీ, మీరందరూ గుర్తించి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి పింగిలి శ్రీపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయ సమస్యలు అయినా 010 సాధించుటలో 2020 పిఆర్సి 30 శాతం ఫిట్మెంటుతో ఇప్పించుటలో మహిళా ఉపాధ్యాయులకు అదనపు 5 సీఎల్ మంజూరు చేయించుటలో ఇలా చెప్పుకుంటూ వెళితే అనేక సమస్యలు సాధించిన సంఘం పిఆర్టియు మాత్రమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపాల శ్రీధర్, బీరం జనార్దన్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు రాపోలు యాకయ్య, వీరభద్రయ్య, బండారి నరేందర్, సురేష్ నాయుడు, కోట కనకయ్య, పత్తి వీరస్వామి, మండల బాధ్యులు హరికృష్ణ, శంకర్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో బారీ చేరికలు

**-కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన...**
**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి**



**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :**
నర్సంపేట ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో దుగ్గొండి మండలం,నర్సంపేట పట్టణం నుండి సుమారు 200 కుటుంబాలు ఏఐసీసీ సభ్యులు, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలోకాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీ ఆర్ఎస్ పార్టీ మాయమాటలు చెప్పి మమ్మల్ని టిఆర్ఎస్ పార్టీ నాయకులు మోసం చేశారని అందుకే టిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

# ఘనంగా మద్దిరాజ్ సాయి రతన్ జన్మదిన వేడుకలు





**తరంగాలు /చెన్నారావు పేట:**
చెన్నారావు పేట మండలం పాపయ్య పేటలో మద్దిరాజ్ సాయి రతన్ జన్మదిన వేడుకలు ఎమ్మెస్సార్ యువసేన అధ్యక్షులు మాడూరి అఖిల్ గౌడ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మధిరాజ్ సాయి రతన్ సామాజిక సేవకుడుగా, ప్రజా సేవకుడిగా, ప్రజారక్షకుడిగా, ప్రజల మదిలో మెలిగే సేవకుడిలా, సమాజంలో సేవకుడిగా ఉట్టిపడేలా ఆయన పేరు మీద సన్నీ అన్న యువసేన ఒక స్వచ్ఛంద సేవ సంస్థ ఫౌండేషన్ ద్వారా ప్రజల ఆరోగ్యం,ఎన్నో వైద్య సేవలు చేశారని, ఎంతోమంది అభాగ్యులకు ఆసరాగా పేదింటి విద్యార్థుల స్థితిగతులకు ఆసరాగా నిలుస్తూ,సన్నీ అన్న ఒక సమాజానికి ఒక ధ్రువతారలా ఆర్థిక తోడ్పాటు అందిస్తూన్నాడాన్నారు.జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు,ప్యాడ్లు ,పెన్సిళ్లు రబ్బర్లు అందజేయడం తో పాటు నిరుపేదలకు పండ్లు పంపిణి కార్యక్రమాలను తన జన్మదిన సందర్భంగా సన్నీ అన్న యువసేన ఫౌండర్లు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కత్తి స్వామి, అన్వేష్ గౌడ్,సాయి,వెంకన్న నారాయణ,తేజా,రాము శశిధర్,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండలో సమగ్ర ఇంటింటి సర్వే



**వెల్దండ, తరంగాలు**
వెల్దండ మండల కేంద్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ఇంటింటికి తిరిగి జరుపుతున్నారు. హౌస్ లైనింగ్ సర్వే ప్రక్రియలో 150 ఇళ్లకు సర్వే నిర్వహించారు.ఇంటింటి సర్వేలో ప్రతి ఇంట్లో ఎవరెవరు ఉన్నారో అన్ని వివరాలు శునంగా తెలుసుకొని రిపోర్ట్ ఇస్తారు.వెల్దండ గ్రామ కార్యదర్శి గిరి వివరాల్లో చెబుతూ, సర్వే వేగవంతం చేస్తున్నామని, ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారని పేర్కొన్నారు.

## కులగణపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం ఒక చారిత్రాత్మకం

**-రేవూరి ప్రకాష్ రెడ్డి**

**-పరకాల నియోజకవర్గ శాసనసభ్యుడు**



**తరంగాలు/ పరకాల**
ఎఐసీసీ ఆదేశానుసారం, టిపిసిసి పిలుపుమేరకు పరకాల నియోజకవర్గం పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర సామాజిక, ఆర్థిక, విద్యా ఉపాధి, రాజకీయ కులగణ సర్వేపై అవగాహన విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు, నియోజకవర్గాల శాసనసభ్యుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కులగణపై తీసుకున్న నిర్ణయం ఒక్క చారిత్రాత్మకం దీని ద్వారా అన్ని కుల సంఘాల ఆధారంగా కుటుంబ సర్వే చేయడం మంచి నిర్ణయమని దీని ద్వారా బడుగు, బలహీన వర్గాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఓబీసీ వంటి అందరికీ సమన్యాయం జరిగేలా ఉండాలనే ఉద్దేశంతో ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దాసరి బిక్షపతి, మాజీ ఎంపిటిసి పర్నెం మల్లారెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి, పూరెల్ల సూర్యం, కే. రాజయ్య, మడికొండ సంపత్, మహమ్మద్ షఫీ, మహమ్మద్ షబ్బీర్, మహమ్మద్ అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం క్రీడా రంగానికి పెద్ద పీట






**-మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్**

**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
రాష్ట్రస్థాయి 68వ ఎస్ జి ఎఫ్ క్రీడలు మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో శనివారం ప్రారంభించడం జరిగింది. ఉమ్మడి 10 జిల్లాల నుండి బాస్కెట్ బాల్ కు 20 టీములు,ఉష్ పోటీలకు అండర్ 17 విభాగంలో 20 టీములు,అండర్ 19 విభాగంలో 20 టీములు హాజరయ్యాయి. ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం వారు మాట్లాడుతూ క్రీడారంగం అభివృద్ధి చెందవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. క్రీడారంగంలో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉంటాయని,



అలాగే క్రీడలు మానసిక శారీరక దృఢత్వానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. రానున్న రోజులలో క్రీడా రంగానికి పెద్దపీట వేస్తారని ఈ సందర్భంగా తెలిపారు.మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ క్రీడలకు తా వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్రావు మాట్లాడుతూ క్రీడలు క్రమశిక్షణను, మానసిక శారీరక ధృవత్వానికి ఉపయోగపడతాయని తెలిపారు.ఈరోజుల్లో క్రీడలు క్రీడలకు ఎక్కువ ప్రధాన ఇవ్వకపోవడం దురదృష్టకరమైన అన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య,క్రీడా పోటీల ఆర్గనైజర్ రావుల మురళి, డివైఎస్ఓ జ్యోతి, ముల్లంగి ప్రతాప్ రెడ్డి, రమేష్ రెడ్డి, క్రీడా పోటీల నిర్వహకులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, బండారు నరేందర్, క్రీడా పోటీల ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చెడుపల్లి ఐలయ్య, నాగనబోయిన వెంకటేశ్వర్లు, ముదిగిరి సదయ్య, సింగారపు ఉపేందర్ తో పాటు పలువురు గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# వర్గీకరణ పేరుతో ఎస్సీలను విడదీయొద్దు

**-రాజ్యాధికారమే మన అంతిమ లక్ష్యం**

**-కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ ప్రయత్నాలు మానుకోవాలి**

**-వర్గీకరణ వద్దు.. రాజ్యాధికారం ముద్దు...**

**-కలిసి రిజర్వేషన్ల పెంపు కోసం ఉద్యమిద్దాం**

**-మాల మాదిగలను విడగొడుతున్న ప్రభుత్వాలకు ఐక్యంగా బుద్ధి చెప్పాలి**

**-మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్**



**తరంగాలు /కురవి:**
వర్గీకరణ పేరుతో ఎస్సీలను విడదీయొద్దని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ ప్రయత్నాలు మానుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అన్నారు.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం మాలల మహాపాదయాత్ర శనివారం కురవికి చేరుకుంది. అయ్యగారి పల్లిలో ప్రారంభమైన పాదయాత్రలో రథసారధి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ కు మాల జర్నలిస్టులు బేతమల్ల సహదేవ్, గండమాల రోషయ్య,కొప్పుల శ్రీనివాస్, కమటం నాగేశ్వరరావు, కురవి మండల అధ్యక్షులు కామెండ్ల వీరన్న,జిల్లా నాయకులు కలగూర నాగరాజు, గ్రామ అధ్యక్షులు కామెండ్ల ఆనందం,బూర్గుల ఉపేందర్,బేత మల్ల నారాయణ లు మండల మాలలను కలుపుకొని ఘనంగా స్వాగతం పలికి పూలమాలలు వేసి శాలువతో సన్మానించారు. అనంతరం మేళ తాళాలు,డప్పు సప్పులతో పాదయాత్ర అయ్యగారి పెల్లి నుంచి కురవి ప్రధాన రోడ్డు గ్రామపంచాయతీ,నుండి తిరిగి అంబేద్కర్ సెంటర్ వరకు నినాదాలతో మహిళలు పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు.అనంతరం అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో పిల్లి సుధాకర్ మాట్లాడుతూ ఆగస్టు 1,2024 ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని,దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జీల ధర్మాసనం 6-1 మెజారిటీతో ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ రాష్ట్రాల పరిధిలో చేసుకోవచ్చని ఇచ్చిన గైడలీనెస్ అంబేద్కర్ ఆశయాలపై ఒక గొడ్డలి పెట్టుగా మారిందన్నారు. రాజ్యాంగ మౌళిక సూత్రాలను దెబ్బకొట్టేలా న్యాయవ్యవస్థలు కూడా రాజకీయ ప్రభావితం కావడం దురదృష్టకరం మనువాద వారసులు దళితుల్ని విభజించి వారిని రాజ్యాధికారం నుండి దూరం చేయడం వల్ల అగ్రకులాల ఆధిపత్యాన్ని కొనసాగించవచ్చుని,దళితుల్ని కేవలం ఓటు బ్యాంకుగా చూసే కుట్రలకు తెరలేపారు.ఈ రాష్ట్రంలో మాలల జనాభా తక్కువని ఒక అసంబద్ధ,అశాస్త్రీయమైన లెక్కలు చూపిస్తూ రాజకీయ పార్టీలను,ప్రభుత్వాలను బ్లాక్ మెయిల్ చేస్తూ ఒక వర్గం పనికట్టుకొని సమాజాన్ని తప్పుదారి పట్టిస్తుంది మండిపడ్డారు.నిజానికి ఇప్పటి వరకు మాల అనుబంధ కులాల జనాభాను వదిలి కేవలం మాలల జనాభాను తక్కువగా చూపించి ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వాస్తవానికి నేతకాని, బ్యాగరి, మాలసాలే, మాలదాసరి, ఇతర అనుబంధ కులాల జనాభాను కలిపి చూస్తే మాలల జనాభా శాతం అధికంగా ఉంటుందని తెలిపారు.ఈ



పరిస్తితుల్లో తెలంగాణలో మాలల జనాభా ఎంత? మాదిగల జనాభా ఎంత? వాటి ఉపకులాల,అనుభంధ కులాల జనాభా ఎంత? వారి స్థితిగతులు ఏంటి ? అని జాతీయ మాల మహానాడు ప్రశ్నిస్తుందన్నారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి దళితులకు మూడెకరాల భూమి, దళితబంధు, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్స్, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు,గురుకుల సీట్లు ఎవరు ఎక్కువగా ఉపయోగించుకున్నారో శాస్త్రీయమైన ఆధారాలతో ప్రభుత్వం బయటపెట్టాలి. అప్పుడే ఎవరిని ఎవరు దోచుకున్నది భయటపడుతుంది. మాలలు మమ్మల్ని దోచుకుంటున్నారు. అణిచివేస్తున్నారని మొసలి కన్నీరు కార్చే కొందరు నాయకులు రాజ్యాంగం యొక్క గొప్పతనం అర్థం చేసుకోవాలన్నారు. రాజ్యాంగంలో అంటరాని కులాలనన్నిటిని కలిపి ఒకే సమూహంగా చూపుతూ సామాజిక వివక్షత కోణంలో ఆర్టికల్ 341లో అంబేద్కర్ రిజర్వేషన్లను పొందుపరిచారు.కానీ నేడు ఆర్థిక కోణాన్ని చూపుతూ మనువాదులంతా ఏకమై దళితులని విభజించాలని చూడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం.మాలలు చరిత్రలో యోధులుగా, రాజులుగా ఉన్నారే గాని దొంగలుగా లేరు.జ్ఞానం అనేది ఒకరి నుండి మరొకరు దొంగలించలేన్నారు.ఈ చారిత్రక సత్యాన్ని ప్రజాక్షేత్రంలో నిలపడానికి మరియు రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 25న మొదటి విడతగా మాలల మహా పాదయాత్ర ను భద్రాచలం నుండి ప్రారంభించి నేటికి కురవి చేరుకున్నామన్నారు.ఈ పాదయాత్ర.16 జిల్లాలలో, 35 నియోజకవర్గాలలో, 1000 కిలోమీటర్లు 38 రోజుల పాటు మహనీయులు అంబేద్కర్, పూలే స్ఫూర్తితో పాదయాత్ర సాగుతూ, డిసెంబర్ 1 తేదీన హైదరాబాద్ కు చేరుకుంటుంది., డిసెంబర్ 1 న హైదరాబాదులో ముగింపు సభను నిర్వహిస్తున్నామని తెపారు.ఈ మాలల మహా పాదయాత్రలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మాలలు, మాల ఉద్యోగులు, మేధావులు,విద్యార్థి, యువత, కవులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ముందుగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్,జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్, రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు బెజ్జం ఐలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి, బెజ్జం రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జం ప్రేమ్ కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి చదల యకాంతం, నియోజకవర్గ ఇన్చార్జ్ కందుకూరి వెంకటాద్రి, బూర్గుల రమేష్, బొడ్డు రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కలగూర నాగరాజు, కురవి మండల అధ్యక్షుడు కామెండ్ల వీరన్న, గ్రామ అధ్యక్షుడు కామెండ్ల ఆనందం, మండల కార్యదర్శి బూర్గుల ఉపేందర్,జిల్లా మాజీ కార్యదర్శి దెబ్బటి శంకర్,జిల్లా కార్యవర్గ సభ్యులు కలగూర నాగరాజు, మాల సీనియర్ నాయకులు దెబ్బటి నారాయణ, తెలంగాణ మాల జర్నలిస్టు ల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహదేవ్,జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శ్రీనివాస్,కురవి మండల అధ్యక్షులు గండమాల రోషయ్య,మండల ప్రధాన కార్యదర్శి కమటం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కులగణన పై సమీక్షా సమావేశం





**తరంగాలు /కురవి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన స్థితిగతులపై డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ బంగ్లాలోని భార్గవి ఫంక్షన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ డా.రామచంద్రనాయక్, డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, మహబూబాద్ శాసనసభ్యులు మురళి నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సమగ్ర కులగణనతో సామాజిక న్యాయం,రాజకీయంగా బీసీలకు పెరగనున్న అవకాశాలు,ఆర్థిక సర్వే తో ఉపాధి కల్పన కు ప్రణాళిక,గ్రామగ్రామాన కాంగ్రెస్ కార్యకర్తలు కంకణబద్దులై కుల సర్వే ను ప్రతి ఇంటికి చేరవేయాలని ఎమ్మెల్యే డా. రామచందర్ నాయక్ అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, బీసీ కులగణనతో బీసీలకు అన్ని అంశాలలో అవకాశాలు పెరుగుతాయని ఎమ్మెల్యే డా. రామచంద్రనాయక్ అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. రామచంద్రనాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేతో బీసీలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సమగ్ర ఇంటింటి సర్వే తో సేకరించిన వివరాలతో ప్రజల ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించవచ్చన్నారు. బీసీ కుల గణన తర్వాత జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు పెరిగి రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని స్పష్టం చేశారు.సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తెలంగాణ లోని అన్ని వర్గాలకు మేలు చేకూర్చేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పీసీసీ అధ్యక్షుల నిర్ణయం పట్ల ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కులగణన తర్వాత సంక్షేమ పథకాలు మరింత వేగవంతమై అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అభివృద్ధి అందుతుందని హామీ ఇచ్చారు.ఈ కులగణన కార్యక్రమాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి గడపకు చేరవేయాలని,అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డా. రామచంద్రనాయక్ కోరారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మండల అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాదగాపూర్వకంగా కలిసిన మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి



**వనపర్తి తరంగాలు**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దీపావళి పండుగ సందర్భంగా వనపర్తి జిల్లాలోని పెద్దమందడి మండలంలోని చిన్న మందడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సూరచంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని కలిసి పూల బొకేలు అందజేసే దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీ "భారత కమ్యూనిస్టు పార్టీ"






**-సిపిఐ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి**

**-కమ్యూనిస్టులదే భవిష్యత్తు..స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి**

**-సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు**

తరంగాలు ప్రతినిధి /వరంగల్ :
సిపిఐ ఆవిర్భవించి వందేళ్ళు పూర్తి కావస్తున్న సందర్భంగా పార్టీ శతజయంతి ఉత్సవాలను దేశంలో గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు కార్యకర్తలకు పిలుపినిచ్చారు .శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ వరంగల్ జిల్లా కౌన్సిల్ సమావేశం దామెర కృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వంద సంవత్సరాల ఘన చరిత్ర గలగిన పార్టీ దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఒక్కటే అన్నారు.దేశంలో వంద సంవత్సరాల నుండి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని పేద ప్రజల కోసం పోరాడుతుందన్నారు. పెట్టుబడిదారీలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేపట్టిన పార్టీ సిపిఐ మాత్రమే నని అన్నారు. రానున్న రోజులు కమ్యూనిస్టులదే భవిష్యత్తు అన్నారు. వెనిజులా,శ్రీలంకలో మాదిరిగా భారతదేశంలో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం తధ్యమని చెప్పారు. దేశంలో జమిలి ఎన్నికల మాట వినిపిస్తుందని,ఇది కేవలం పెట్టుబడిదారుల కోసమే ప్రధాని మోడీ జమిలి ఎన్నికలు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు.కానీ దేశంలో ఇది సాధ్యం కాదు అన్నారు.రాష్ట్రాల హక్కులను హరించడానికి దేశంలో బిజెపి పార్టీ ఒకటే ఉండాలని ఎంత ప్రయత్నం చేసినా రానున్న రోజుల్లో బిజెపికి ప్రజలు బుద్ధి చెపుతారని అన్నారు.మొన్న జరిగిన ఎన్నికల్లో బిజెపికి కొంత బుద్ధి చెప్పారని, రానున్న కాలంలో తగిన బుద్ధి చెపుతారని,హర్యానా ఎన్నికల్లో కేవలం 0.5 శాతం ఓట్లతోనే బిజెపి అధికారంలోకి వచ్చిందని, అది బిజెపి గెలుపు కాదని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజల కోసం పని చేయాలని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్తా చాటాలని కార్యకర్తల్లో జోష్ నింపారు.ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టుల వైపు ప్రజలు ఉన్నారని,స్థానిక సంస్థల్లో సిపిఐ అభ్యర్థులకు అవకాశం ఇచ్చేందుకు ప్రజలు చూస్తున్నారన్నారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శిమేకల రవి,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంజాల రమేష్,జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కె బాష్,పనస ప్రసాద్,దండు లక్ష్మణ్ బుస్సా రవీందర్,గుండే బద్రి,తోట చంద్రకళ,తల్లాపెల్లి రాహెల,కందిక చెన్నకేశవులు,గన్నారపు రమేష్ శరత్,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వెంటనే చేపట్టాలి

**-తడిసినధాన్యాన్నిఏ'గ్రేడ్ కింద వెంటనే కొనుగోలు చేయాలి.**

**-సిపిఎం డిమాండ్**



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రమును సిపిఎం బృందం పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు మాట్లాడుతూ,చిత్తాపురం గ్రామంలో మార్కెట్ లో నిలువ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు.రైతులు మార్కెట్లలోకి ధాన్యాన్ని తీసుకువచ్చి నెలలు గడుస్తున్న ప్రభుత్వం నేటికీ కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షం వల్ల ధాన్యం మొత్తం తడిసి రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తడిసిన ధాన్యాన్ని ఏ గ్రేడ్ కిందనే కొనుగోలు చేయాలని చిత్తాపురం గ్రామంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని చిత్తాపురం గ్రామ రైస్ మిల్ కు కేటాయించకుండా వలిగొండ మిల్లుకు కేటాయించారని దీంతో రైతులు కొంత ఇబ్బంది పడుతున్నారని లారీల కొరత లాంటి అనేక సమస్యలతో ధాన్యం కొనుగోలు సక్రమంగా జరగాయని వెంటనే చిత్తాపురం గ్రామంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని చిత్తాపురం రైస్ మిల్ కు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం రైతులకు దొడ్డు వడ్లు సన్నం వడ్లకు ఇస్తానన్న 500 రూపాయల బోనస్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చిత్తాపురం శాఖ కార్యదర్శి ఏటెల్లినరసింహ, గోపరాజుపల్లి శాఖ కార్యదర్శి ఏనుగుల నరసింహ నాయకులు నాయకులు భూపతి రాములు,కందుల మచ్చగిరి, సర్వే వంశీ,ఏటెల్లి యాదయ్య,పద్మా రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీకి నాగబెల్లి సిద్ధు



తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:
68 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో 30 వ తారీకు నాడు జేఎన్ఎస్ స్టేడియం హనుమకొండలో జరిగిన కబడ్డీ ఎలక్షన్ కమిటీ అధ్యక్షులు అజిత్ ఖాన్ ఆధ్వర్యంలో సెలక్షన్ కమిటీ మెంబర్ ప్రవీణ్ రెడ్డి సమక్షంలో అండర్ 17 ఇయర్స్ కబడ్డీ విభాగంలో నాగబెల్లి సిద్ధు సెలెక్ట్ అయి మహబూబ్ నగర్ లో జరిగే తెలంగాణ రాష్ట్రం కు ఆడుతున్నట్లు కోచ్ ఎల్పుగొండ మధుకర్ జెడ్ పి హెచ్ ఎస్ కోమటిపల్లి పి ఈ టి తెలియజేయడం జరిగింది.కోమటిపల్లి గ్రామ ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు ఈ సందర్భంగా నాగబెల్లి సిద్ధును అభినందించడం జరిగింది.

## ఇండియన్ నేవీకి కొత్త ఆయుధం




తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.
దేశంలోనే తొలి అటానమస్ సర్ఫేస్ బోట్ 'మాతంగి' కొత్త రికార్డు సృష్టించింది. ఈ బోటు డ్రైవర్ లేకుండా 600 కిలోమీటర్ల దూరం ప్రయాణించింది. సాగర్ డిఫెన్స్ కంపెనీ నిర్మించిన ఈ బోటు ముంబై నుంచి తమిళనాడులోని టుటికోరిన్ వరకు ప్రయాణించాల్సి ఉంటుంది. మొదటి స్టాప్ లో ఈ పడవ అటానమస్ మోడ్ లో 600 కిలోమీటర్ల ప్రయాణాన్ని పూర్తి చేసింది.నౌకాదళంలో ఈ బోటు చేరడం కొత్త బలాన్ని అందిస్తుంది.

## ప్రభుత్వ ఉద్యోగ,గెజిటెడ్, ఉపాధ్యాయ ఆత్మీయ,ఆహ్వానం

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
ఖమ్మంజిల్లా ప్రభుత్వ ఉద్యోగ,గెజిటెడ్,ఉపాధ్యాయ, కార్మిక & పెన్షనర్స్ సోదర, సోదరీ మణులందరికీ రేపు నవంబర్ 3వ తేదీ ఆదివారం చెరుకూరివారి తోట,ఖమ్మంలో జరిగే సకల ప్రభుత్వ ఉద్యోగ ఆత్మీయ సమ్మేళనం,కార్తీకమాస వనసమారాధన కార్యక్రమానికి మీరందరూ మీ కుటుంబసభ్యులతో హాజరయి మా ఆత్మీయ ఆతిథ్యాన్ని స్వీకరించవలసిందిగా మనస్ఫూర్తిగాఆహ్వానిస్తున్నాం.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళలు,పిల్లలకు ఆటల పోటీలు పసందైన వంటకాలతో మీ మనసును ఆహ్లాద పరిచే అనేక కార్యక్రమాలతో పాటు మన ఖమ్మం జిల్లాకి చెందిన ముగ్గురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు,జిల్లా ముఖ్య పరిపాలనాధికారులు మరియు రాష్ట్ర జేఏసీ నాయకత్వం సమక్షంలో అత్యంత కోలాహలంగా ఆనందోత్సవాల మధ్య జరగబోయే ఈ కార్యక్రమానికి మీరందరూ తప్పకుండా మీ కుటుంబసభ్యులతో హాజరై మన ఖమ్మం జిల్లా ఉద్యోగుల ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని చాటుదామని తెలంగాణాలోని అన్ని జిల్లాలకు ఆదర్శంగా నిలుద్దామని తెలియజేస్తూ మిమ్ములను సాదరంగా ఆహ్వానిస్తున్నాము. టి జి ఈ జె ఏ సి,ఖమ్మం జిల్లా

## మళ్లీ అల్పపీడనం.. రాష్ట్రంలో 7వ తేదీ నుంచి భారీ వర్షాలు



తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.
వాయవ్య బంగాళాఖాతంలో ఈ నెల 5 లేదా 6 తేదీల్లో అల్పపీడనం ఏర్పడవచ్చని IMD వెల్లడించింది. దీని ప్రభావంతో 7వ తేదీ నుంచి 11 వరకు రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.రాష్ట్రవ్యాప్తంగా ఈనెలలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. 6వ తేదీ తర్వాత ఉష్ణోగ్రతలు తగ్గుతాయని అంచనా వేసింది. కాగా గత నెలలో బంగాళాఖాతంలో 3 అల్పపీడనాలు ఏర్పడిన విషయం తెలిసిందే.

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి రాధా కృష్ణుల ఫోటో బహుకరించిన మాజీ ఎంపిటిసి



తరంగాలు, ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మాజీ ఎంపీటీసీ ధీగోజు నరసింహ చారిలు ఇటీవల తీర్థ యాత్రలకు వెళ్లి మధురలో రాధా కృష్ణుల విగ్రహాన్ని, తీర్థ ప్రసాదాలను ఆలేరు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి వారి నివాసంలో బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి, కానుగు బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దశాని సిద్ధులు గౌడ్,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కట్టెకోల హన్మంతు గౌడ్, కోరే మల్లేశం,తదితరులు పాల్గొనడం జరిగింది.

## చెరువులు కుంటలు నందు ఇతకు వెళ్ళే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి




తరంగాలు, ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజున సిఐ సోలోమన్ రాజు సూచనల మేరకు పోలీసు సిబ్బంది చెరువులు, కుంటలు వద్ద ప్రజలకు చెరువులు కుంటలు వద్దకు వెళ్ళి ఇత కొట్టేవారు అక్కడి నీటితో ఉన్న ప్రాంతం గురించి అవగాహనతో ఉండి ఇతకు వెళ్ళాలని ప్రమాదకరమైన ప్రాంతాల్లోకి వెళ్లి ఇతకొట్టకూడదనీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తు ఆ ప్రాంతాల్లో ప్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేయటంలో పాల్గొన్న హెడ్కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా వైద్య శాఖ అధికారిగా డాక్టర్ కళావతి భాయి



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో
ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి గా డాక్టర్ బి కళావతి భాయి డాక్టర్ వి సుబ్బారావు దగ్గరనుండి ఛార్జ్ తీసుకొని భాద్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి సైదులు, డి ఎం హెచ్ ఓ, డాక్టర్ చందునాయక్ పి ఓ (సిఐ హెచ్ ఐ), డాక్టర్ వెంకట రమణ పీఓ(ఎన్ వి బి డి సి ఎఫ్, ఏ & ఎల్), డాక్టర్ మోత్యాపరిపాలనధికారి , సాంబశివరెడ్డి డెమో , నవీన్ ఏస్ ఓ, దుర్గ (డీపీఓ, ఎన్ హెచ్ ఎం) కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కుల గణన ఇంటింటి కుటుంబ సర్వేపైన ఆలేరులో విస్తృత స్థాయి సమావేశం

**-కాంగ్రెసు పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి అధ్యక్షతన**



తరంగాలు, ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన ఇంటింటి కుటుంబ సర్వేపై యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి విస్తృత సమావేశం శనివారం రోజున జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిలుగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఎమ్మెల్సీ తిన్మార్ మల్లన్న, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్ మరియు పాలక వర్గం, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజినెస్

## గూగుల్ ఆండ్రాయిడ్.. ఆపిల్ ఐఓఎస్‌లకు పోటీ.. సొంత ఓఎస్ అభివృద్ధిపై నథింగ్ ఫోకస్..!





స్మార్ట్ ఫోన్ వాడాలంటే ఆండ్రాయిడ్ లేదా ఐఓఎస్ ఉండాల్సిందే. ఆపిల్ ఐ-ఫోన్లలో ఐఓఎస్, ఇతర స్మార్ట్ ఫోన్లలో ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ ఆధిపత్యం ప్రదర్శిస్తున్నాయి. స్మార్ట్ ఫోన్ల ఆపరేటింగ్‌లో ఐఓఎస్, ఆండ్రాయిడ్ ఆధిపత్యానికి చెక్ పెట్టాలని మొబైల్ ఫోన్ల తయారీ సంస్థ నథింగ్ భావిస్తున్నది. తద్వారా చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ హువావే సరసన చేరనున్నది. సొంతంగా ఒక ఆపరేటింగ్ సిస్టమ్ (ఓఎస్) రూపొందించాలని భావిస్తున్నట్లు నథింగ్ ఫౌండర్ కార్ల్ పై చెప్పారు.టెక్ క్రంచ్ అనే సంస్థ నిర్వహించిన సదస్సులో కార్ల్ పై మాట్లాడుతూ కొత్త ఆపరేటింగ్ సిస్టమ్ రూపకల్పనకు గల అవకాశాలను పరిశీలిస్తున్నామని అన్నారు. దీంతో తాము అదనపు ఆదాయం సమకూర్చుకోవాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఫీచర్లను జోడిస్తామన్నారు. సొంత ఓఎస్ వల్ల వాడకం దార్లకు మెరుగైన యూజర్ ఎక్స్ పీరియన్స్ అందించడానికి వీలవుతుందన్నారు. తమకు నిధుల కొరత ఉన్నా.. తమ కంపెనీ ఈ ఓఎస్ అభివృద్ధిపై పని చేయగలదన్నారు. ఇప్పుడు స్మార్ట్ ఫోన్ల మార్కెట్లో గూగుల్ ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌దే ఆధిపత్యం. ఆపిల్ సొంతంగా ఐఓఎస్ అనే ఆపరేటింగ్ సిస్టమ్ అభివృద్ధి చేసుకున్నది. చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ హువావే కూడా సొంతంగా హార్మనీ ఓఎస్ తయారు చేసింది. హువావే యాప్ గ్యాలరీ ద్వారా యాప్స్ డౌన్ లోడ్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. సొంతంగా ఓఎస్ అభివృద్ధి చేసుకునే విషయంలో నథింగ్ విజయం సాధిస్తే.. హువావే సరసన చేరినట్లేనని భావిస్తున్నారు.

## యాపిల్ చేతికి ఇంటెల్?

### చిప్ తయారీ దిగ్గజాన్ని దక్కించుకునే రేసులో సామ్‌సంగ్ కూడా..

క్యాలిఫోర్నియా, నవంబర్ 2: ప్రపంచ టెక్నాలజీ రంగంలో మరో భారీ డీల్‌కు సంకేతాలొస్తున్నాయి. ఐఫోన్ తయారీదారు యాపిల్ సంస్థ చేతికి.. చిప్ తయారీ దిగ్గజం ఇంటెల్ రాబోతున్నదన్న వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయిప్పుడు. అయితే ఈ రేసులో ఈ రెండు క్యాలిఫోర్నియా ఆధారిత కంపెనీల నడుమ దక్షిణ కొరియా టెక్నాలజీ దిగ్గజం సామ్‌సంగ్ కూడా వస్తున్నట్టు చెప్తున్నారు. ఇంటెల్‌ను హస్తగతం చేసుకొనేందుకు యాపిల్‌తోపాటు సామ్‌సంగ్ సైతం తీవ్రంగానే ప్రయత్నిస్తున్నట్టు సమాచారం.ఇదీ సంగతి..

చిప్ తయారీలో ప్రపంచాన్ని శాసించిన ఇంటెల్.. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నది. అయితే ఈ సమయంలోనే ఈ టేకోవర్ వార్తలు వస్తుండటం ఇప్పుడు ప్రాధాన్యతను సంతరించుకుంటున్నది. ఒకప్పటితో పోల్చితే మార్కెట్‌లో నేడు ఇంటెల్‌కు గట్టి పోటీనే ఎదురవుతున్నది. దీంతో లాభాలు అంతకంతకూ పడిపోతున్నాయి. సామ్‌సంగ్, క్వాల్‌కామ్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, భారత్ ఎలక్ట్రానిక్స్, క్రాంప్టన్ గ్రీవ్స్, టాటా ఎల్క్సీ, ఎన్విదియా, బ్రాడ్‌కామ్ తదితర కంపెనీలు చిప్ తయారీలో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. ఇక సంప్రదాయ చిప్‌లతో పోల్చితే కృత్రిమ




మేధస్సు (ఏఐ) చిప్స్ అభివృద్ధిలో వెనుకబడటం కూడా ఇంటెల్‌కు కొంత ప్రతికూలంగా మారింది.

### పీకల్లోతు కష్టాల్లో..

ప్రస్తుతం ఇంటెల్ మార్కెట్ విలువ 100 బిలియన్ డాలర్లలోపే. 2021 ఫిబ్రవరిలో సంస్థ సీఈవోగా ప్యాట్ గ్లెసింగర్ బాధ్యతలు తీసుకున్న దగ్గర్నుంచి ఇంటెల్ షేర్ విలువ 60 శాతం పడిపోవడం గమనార్హం. ఇక వేతన భారం తగ్గించుకొనేందుకు ఈ ఏడాది 17వేల మందికిపైగా ఉద్యోగులను సంస్థ తొలగించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది. గత నెల 31న ప్రకటించిన ఆర్థిక ఫలితాల ప్రకారం జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఇంటెల్ నష్టం 16.6 బిలియన్ డాలర్లు. 56 ఏండ్ల కంపెనీ చరిత్రలో ఇంత నష్టం ఎప్పుడూ వాటిల్లలేదు. ప్రస్తుత ఏఐ బూమ్‌ను ఇంటెల్ అందిపుచ్చుకోకపోవడం కూడా దెబ్బతీసింది. ఎన్విదియా ఇప్పుడు ఏఐ చిప్ తయారీలో రారాజు. ప్రపంచంలోని అత్యంత విలువైన సంస్థల్లో ఒకటిగా కూడా ఉన్నది. కానీ ఒకప్పుడు సెమీకండక్టర్ సూపర్‌పవర్‌గా ఉన్న ఇంటెల్ మాత్రం కళావిహీనంగా మారిపోతున్నది. ఆధునిక టెక్నాలజీలను అందుకోలేక, సంప్రదాయ చిప్ తయారీకి డిమాండ్ లేక నష్టపోతున్నది.

### యాపిల్-ఇంటెల్ డీల్?

2019లో ఇంటెల్ మోడెమ్ విభాగాన్ని యాపిల్ సొంతం చేసుకున్నది. అయితే కేవలం ఇంటెల్‌కు చెందిన మోడెమ్ డివిజన్‌ను మాత్రమే కాదు.. మొత్తంగా ఇంటెల్‌నే యాపిల్ చేజిక్కించుకున్నదన్న వదంతులూ వస్తుండటం గమనార్హం. అయితే ఇవి కేవలం ఊహాగానాలు మాత్రమేనని చెప్తున్నవారూ ఉన్నారు. యాపిల్ శక్తివంతమైన మ్యాక్ ల్యాప్‌టాప్‌లకు ఇంటెల్ చిప్‌లనే వాడేవారు. అయితే 2020 నుంచి యాపిల్ తమ సొంత సిలికాన్ చిప్‌లను వినియోగిస్తున్నది. దీంతో ఇంటెల్ మొత్తాన్ని యాపిల్ కొనలేదని అంటున్నారు. సిలికాన్ చిప్స్.. ఏఆర్ఎం ఆర్కిటెక్చర్ ఆధారంగా పనిచేస్తాయి. ఐఫోన్, ఐపాడ్, యాపిల్ టీవీ, యాపిల్ వాచ్, ఎయిర్‌పాడ్స్, ఎయిర్‌ట్యాగ్, హెూమ్‌పాడ్, యాపిల్ విజన్ ప్రో తదితర ఉత్పత్తులన్నింటిలోనూ సిలికాన్ చిప్స్‌నే వాడుతున్నారు.

## వాట్సాప్ నుంచి మరో అద్భుతమైన ఫీచర్.. అదేమిటంటే..?!

వాట్సాప్‌లో స్టేటస్ అప్ లోడ్ చేస్తున్నప్పుడు 'యాడ్ క్యాప్షన్' అనే బార్‌కు కుడి వైపు 'ఏ' ఐకాన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయగానే మీకు వాట్సాప్ లోని కాంటాక్టులన్నీ కనిపిస్తాయి. వాటిల్లో మీకు నచ్చిన వ్యక్తుల ఫోన్ నంబర్లను మెన్షన్ చేస్తే సరి.. అలా మెన్షన్ చేసిన వారి ఫోన్ నంబర్లకు నోటిపికేషన్ వెళుతుంది. కానీ, ఇన్ స్టాలో మాదిరిగా ట్యాగ్ చేసిన వ్యక్తి పేరు అందరికీ కనిపించదని వాట్సాప్ తెలిపింది. యూజర్ల గోప్యతకు భంగం వాటిల్ల కుండా వాట్సాప్ ఈ ఫీచర్ డిజైన్ చేసింది.

ప్రముఖ ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సాప్




అనునిత్యం యూజర్ల కోసం సరికొత్త ఫీచర్లు తీసుకొస్తున్నది. అందులో భాగంగా 'మెన్షన్' అనే ఫీచర్ తీసుకొచ్చింది. మెటా అనుబంధ ఇన్‌స్టాగ్రామ్‌లో స్టోరీ అప్ లోడ్ చేసే టైంలో నచ్చిన వ్యక్తులను 'ఏ' సాయంతో ట్యాగ్ చేస్తాం. అలా ట్యాగ్ చేయడం వల్ల ఆ వ్యక్తులకు మనం ఒక స్టోరీ పోస్ట్ చేసినట్లు నోటిఫికేషన్ వెళుతుంది. వారు కూడా నోటిఫికేషన్ చూడగానే మనం పోస్ట్ చేసిన స్టోరీ చదువుతారు. ఇటువంటి సదుపాయమే వాట్సాప్ కూడా తీసుకొచ్చింది. ఇక వాట్సాప్ యూజర్లు స్టేటస్ పెడుతున్నప్పుడు కాంటాక్టుల్లో నచ్చిన వ్యక్తుల్ని ట్యాగ్ చేయొచ్చు.

## రెండో రోజు పట్టు బిగించిన టీమిండియా

### -రెండో ఇన్నింగ్స్‌లో స్వల్ప స్కోరుకే పరిమితమైన కివీస్


భారత్-న్యూజిలాండ్ మధ్య మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో చివరి మ్యాచ్ ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరుగుతోంది. రెండో రోజు టీమిండియా పట్టు బిగించింది. కివీస్‌ను రెండో ఇన్నింగ్స్‌లో స్వల్ప స్కోరుకే పరిమితం చేసింది. ఈ రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 171/9 పరుగులు చేసింది. న్యూజిలాండ్ 143 పరుగుల ఆధిక్యంలో ఉంది. ప్రస్తుతం క్రీజులో అజాజ్ పటేల్ 7 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్ లో 235 పరుగులు చేసింది. ఆ తర్వాత.. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులు చేసి.. 28 పరుగుల ఆధిక్యం రాబట్టుకుంది. కాగా.. న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో రవీంద్ర జడేజా, ఆర్ అశ్విన్ స్పిన్ మాయాజాలంతో కివీస్ బ్యాటర్లకు చుక్కలు చూపించారు. దీంతో.. పరుగులు రాబట్టలేకపోయారు. న్యూజిలాండ్ బ్యాటింగ్‌లో విల్ యంగ్ (51) పరుగులతో రాణించాడు. టామ్ లాథమ్ 1, డెవాన్ కాన్వే 22, రచిన్ రవీంద్ర 4, డారిల్ మిచెల్ 21, టామ్ బ్లండెల్ 4, గ్లెన్ ఫిలిప్ 26, ఇష్ సోధీ 8, మాట్




హెన్రీ 10 పరుగులు చేసి ఔట్ అయ్యారు. భారత్ బౌలర్లలో జడేజా 4 వికెట్లు, అశ్విన్ 3 వికెట్లు తీశారు. ఆకాశ్‌దీప్, వాషింగ్టన్ సుందర్‌లకు చెరో వికెట్ దక్కింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత జట్టు రెండో రోజు మొదటి సెషన్ ను బాగానే ఆదింది. ముఖ్యంగా రిషబ్ పంత్ ఎదురు దాడి చేయడంతో ఈ మాత్రం స్కోర్ అయినా టీమిండియా చేయగలిగిందని చెప్పవచ్చు. అయితే రెండో రోజు రెండో సెషన్‌లో భారత బ్యాట్స్‌మెన్లు తమ లయను నిలబెట్టుకోలేకపోయారు. న్యూజిలాండ్ తరఫున అజాజ్ పటేల్ అత్యధికంగా ఐదు వికెట్లు పడగొట్టాడు. భారత్ తరఫున అత్యధికంగా శుభ్‌మన్ గిల్ 90 పరుగులు చేశాడు. అలాగే రిషబ్ పంత్ 60 పరుగులు చేసాడు. భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న మూడో టెస్టు మ్యాచ్‌లో రిషబ్ పంత్ వేగంగా అర్ధ సెంచరీ సాధించాడు. కేవలం 36 బంతుల్లోనే 50 పరుగులు చేసి, అదే ప్రత్యర్థి జట్టుపై 41 బంతులు ఆడిన యశస్వి జైస్వాల్ రికార్డును పంత్ బద్దలు కొట్టాడు. న్యూజిలాండ్‌తో టెస్టు మ్యాచ్‌ల్లో అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ సాధించిన భారత ఆటగాడిగా రిషబ్ పంత్ పేరు అగ్రస్థానానికి చేరుకుంది. రిషబ్ పంత్ 114 బంతుల్లో శుభ్‌మన్ గిల్‌తో కలిసి 96 పరుగుల ముఖ్యమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ముఖ్యంగా ఒత్తిడిలో ఉన్న టీమిండియా ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. చివరిలో అల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ కూడా ఎదురు దాడి చేసి 38 పరుగులతో నాట్ అవుట్ గా నిలిచాడు.

## యూఏఈ చేతిలో ఓడిన టీమిండియా

హాంకాంగ్ సిక్స్ టోర్నమెంట్‌లో భారత్, యూఏఈ మధ్య ఉత్తేజకరమైన మ్యాచ్ జరిగింది. అయితే, మ్యాచ్ లో టీమిండియా 1 పరుగు తేడాతో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఈ మ్యాచ్‌లో, యూఏఈ 6 ఓవర్లలో 130 పరుగులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా టీమిండియా 6 ఓవర్లలో 129 పరుగులు మాత్రమే చేయగలిగింది. దాంతో ఒక పరుగుతో మ్యాచ్‌ను కోల్పోయింది. యూఏఈపై టీమిండియా కెప్టెన్ రాబిన్ ఉతప్ప 10 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్లతో 430 స్ట్రైక్ రేట్‌తో 43 పరుగులతో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. అతనితో పాటు స్టువర్ట్




బిన్నీ కూడా 11 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్లతో 400 స్ట్రైక్ రేట్‌తో 44 పరుగులు చేశాడు. టీమిండియా విజయానికి చివరి ఓవర్‌లో 32 పరుగులు కావాలి. ఈ సమయంలో బిన్నీ 4 సిక్సర్లు, 1 ఫోర్ కొట్టాడు. అయితే, అదృష్టం చివరి బంతికి టీమిండియా వైపు అనుకూలంగా లేదు. చివరి బంతికి బిన్నీ రనౌట్ కావడంతో టీమిండియా 1 పరుగుతో మ్యాచ్‌లో ఓడిపోయింది. ఇక యూఏఈ తరఫున ఖలీద్ ఖాన్, జహూర్ ఖాన్ లు బ్యాట్ తో రెచ్చిపోయారు. ఓపెనర్ ఖలీద్ 10 బంతుల్లో ఒక ఫోర్, 6 సిక్సర్ల సాయంతో 42 పరుగులు చేయగా.. జహూర్ ఖాన్ 11 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 37 పరుగులు చేశాడు. ఈ భారీ ఇన్నింగ్స్‌ల ఆధారంగా టీమిండియా జరిగిన మ్యాచ్‌లో యూఏఈ 6 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 130 పరుగులు చేసి ఒక పరుగు తేడాతో విజయం సాధించింది. స్టువర్ట్ బిన్నీ 2 ఓవర్లలో 31 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు.

# స్పోర్ట్స్

## చరిత్ర సృష్టించిన రిషభ్ పంత్!

టీమిండియా స్టార్ వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ రిషభ్ పంత్ చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే న్యూజిలాండ్‌పై అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ నమోదు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. న్యూజిలాండ్‌తో ముంబై వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లో రిషభ్ పంత్ 36 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ క్రమంలో టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ రికార్డ్‌ను రిషభ్ పంత్ అధిగమించాడు. ఇదే టెస్ట్ సిరీస్‌లో




పుణె వేదికగా జరిగిన రెండో మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్ 41 బంతుల్లో హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. తాజాగా పంత్ 36 బంతుల్లోనే హాఫ్ సెంచరీ నమోదు చేసి అతన్ని అధిగమించాడు. పంత్ హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లతో పాటు రెండు భారీ సిక్సర్లు ఉండటం విశేషం. అజాజ్ పటేల్ వేసిన 28వ ఓవర్‌లో క్రీజులో డ్యాన్స్ చేస్తూ బౌలర్ తలపై నుంచి బాదిన భారీ సిక్స్ ఈ ఇన్నింగ్స్‌కే హైలైట్‌గా నిలిచింది. రిషభ్ పంత్‌కు తోడుగా శుభ్‌మన్ గిల్ కూడా హాఫ్ సెంచరీ సాధించడంతో టీమిండియా నిలకడగా ఆడుతోంది. 86/4 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన టీమిండియా టీ బ్రేక్ సమయానికి 33 ఓవర్లలో 4 వికెట్లకు 163 పరుగులు చేసింది. శుభ్‌మన్ గిల్ 65 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే 45 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అతని లైఫ్ లభించింది. గ్లేన్ ఫిలిప్స్ వేసిన 27వ ఓవర్‌లో తొలి బంతిని భారీ సిక్సర్ బాది హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోవాలని శుభ్‌మన్ గిల్ భావించాడు. కానీ బ్యాట్‌కు సరిగ్గా తగలని బంతి గాల్లోకి లేచింది. ఈ హై క్యాచ్‌ను న్యూజిలాండ్ సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్ చాప్‌మన్ నేలపాలు చేశాడు. దాంతో శుభ్‌మన్‌గిల్‌తో పాటు టీమిండియా ఊపిరి పీల్చుకుంది. మరోవైపు గ్లేన్ ఫిలిప్స్ నెత్తిని పట్టుకున్నాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 235 పరుగులకు ఆలౌటైంది. విల్ యంగ్(138 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 71), డారిల్ మిచెల్(129 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82) హాఫ్ సెంచరీలతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(5/65), వాషింగ్టన్ సుందర్(4/81) న్యూజిలాండ్ పతనాన్ని శాసించగా.. ఆకాశ్‌దీప్ ఓ వికెట్ తీసాడు.

MOVIES TIME

ఆదివారం 3 , నవంబర్ 2024 తరంగాలు




## వాయమ్మో.. ఏం మారింది గురూ.. హుషారు మూవీ హీరోయిన్

ఎలాంటి అంచనాలు లేకుండా చిన్న సినిమాగా విడుదలై మంచి రెస్పాన్స్ సొంతం చేసుకున్న చిత్రం హుషారు. శ్రీహర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన ఈ మూవీ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇందులో తేజస్ కంచర్ల, తేజ్ కూరపాటి, అభినవ్ మేడిశెట్టి, దినేష్ తేజ, ప్రియా వడ్లమాని, హేమ ఇంగల్, రాహుల్ రామకృష్ణ, దక్ష నాగర్కర్ కీలకపాత్రలు పోషించారు. యూత్ ఎంటర్టైనర్ గా వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను మెప్పించింది. ఈ సినిమాతో చాలా మంది యంగ్ స్టర్స్ ఫేమస్ అయ్యారు. అవిందులో ప్రియా వడ్లమాని ఒకరు. ఈ చిత్రంలో ఆమెది నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్.ఇందులో ప్రేమించిన వాడిని మోసం చేసే పాత్రలో కనిపించి అలరించింది. మోడ్రన్ అమ్మాయిగా నటించింది ప్రియా వడ్లమాని. 2018లో వచ్చిన ప్రేమకు రెయిన్ చెక్ సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత శుభలేఖలు, హుషారు చిత్రాల్లో నటించింది. అయితే హుషారు సినిమాతో ఈ బ్యూటీకి తెలుగులో మంచి క్రేజ్ వచ్చింది. ఒక్క సినిమాతోనే చాలా మంది ఫేవరెట్ హీరోయిన్ గా మారిపోయింది. కానీ తెలుగులో ఆశించినంత అందుకోలేకపోయింది. చివరిసారిగా ఈ బ్యూటీ ఓం భీమ్ బుష్ చిత్రంలో నటించింది. ప్రస్తుతం బ్రహ్మానందం అనే సినిమాలో నటిస్తుంది. ఇదిలా ఉంటే..సోషల్ మీడియాలో ప్రియా వడ్లమాని చాలా యాక్టివ్. నెట్టింట ఎప్పటికప్పుడు లేటేస్ట ఫోటోస్ షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన పిక్స్ వైరలవుతుండగా నెటిజన్స్ ఆశ్చర్యపోతున్నారు




# సంక్రాంతికి టపాసులు పేలుద్దాం

'ఎఫ్ 2', 'ఎఫ్ 3' చిత్రాల సక్సెస్ తర్వాత విక్టరీ వెంకటేశ్ – దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. శ్రీవేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు దీనిని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, టైటిల్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రానికి 'సంక్రాంతికి వస్తున్నాం' అనే పేరు ఖరారు చేశారు. దీనికి సంబంధించిన పోస్టర్ విడుదల చేసి, 2025లో సంక్రాంతి పండుగకు సినిమాను రిలీజ్ చేయబోతున్నాం అని తెలిపారు. అనిల్ రావిపూడి మార్క్ ఫన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా సిద్ధమవుతోంది. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అనిల్ రావిపూడి వెంకటేశ్ కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్2 చిత్రం 2019 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకొచ్చింది. తదుపరి సరిలేరు నీకెవ్వరూ' చిత్రాన్ని 2020 సంక్రాంతికి విడుదల చేశారు. మూడేళ్ల తర్వాత మళ్లీ ఆయన చిత్రం సంక్రాంతికి రానుంది. ఈ సినిమా గురించి దర్శకుడు అనిల్ రావిపూడి ట్వీట్ చేశారు. "ప్రేక్షకుల ఆశీస్సులు, సపోర్ట్‌తో మరోసారి సంక్రాంతి రాబోతున్నాం. ఈసారి సంక్రాంతికి మరింత థ్రిల్, ఫన్‌ను అందించబోతున్నాం. ఈ సారి నవ్వుల టపాసులు సంక్రాంతికి పేలుద్దాం" అని పేర్కొన్నారు.



# ఇది ఊహకందని కథ


## –సింహంతో రాజమౌళి

ఏ సినిమాకైనా కథే బలం. అందుకే మూవీ రిలీజ్ అయ్యే వరకు స్టోరీ ఏంటో రివీల్ కాకుండా జాగ్రత్త పడుతుంటారు మేకర్స్. కొందరు దర్శకులైతే స్టోరీ లైన్ ఏంటో రివీల్ చేసేందుకు కూడా ఇష్టపడరు. అయితే దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి మాత్రం దీనికి పూర్తి విభిన్నమనే చెప్పాలి. సినిమా సెట్స్ మీదకు వెళ్లకముందే కథ చెప్పేస్తాడు జక్కన్న. హీరోతో కలసి ప్రెస్ మీట్ పెట్టి మరీ తాము ఏం తీయబోతున్నామో వివరిస్తాడు. సినిమా కథ ఎలా సాగుతుంది, చిత్రం నుంచి ఏమేం ఆశించొచ్చో ముందే చెప్పేసి అందుకు తగ్గట్లుగా ఆడియెన్స్‌ను ప్రిపేర్ చేస్తాడు. కథ ఏంటనేది చెప్పినా కళ్లుచెదిరే విజువల్స్, అదిరిపోయే యాక్షన్ సీక్వెన్స్‌లు, సంభ్రమాశ్చర్యాలకు గురిచేసే గ్రాఫిక్స్, అద్భుతమైన మేకింగ్‌తో థియేటర్లకు వచ్చిన ప్రేక్షకుల్ని సీట్లకు కట్టిపడేస్తాడు రాజమౌళి. రాజమౌళిలా స్టోరీ ముందే చెప్పి ఆడియెన్స్‌ను బిగ్ స్క్రీన్స్‌కు రప్పించడం, ఒకవేళ వచ్చినా మూడు గంటల పాటు కళ్లు తిప్పుకోకుండా ఎంటర్‌టైన్ చేయడం అంత ఈజీ కాదు. అందుకే ఇతర దర్శకుల కంటే జక్కన్న ఎంతో స్పెషల్ అనే ముద్ర వేయించుకున్నాడు. వరుస పాన్ ఇండియా హిట్స్‌తో దూసుకెళ్తున్న దర్శకధీరుడు ఇప్పుడు సూపర్‌స్టార్ మహేష్ బాబుతో తెరకెక్కించనున్న 29 చిత్రం పనుల్లో బిజీగా ఉన్నాడు. నిత్యం వార్తల్లో నిలుస్తున్న ఈ ప్రాజెక్ట్ గురించి రాజమౌళి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఇచ్చాడు. ఒక్క ఫొటోతో మూవీ కథ ఏంటో చెప్పేశాడు.

# చీరకట్టులో అదరగొట్టిన ఫరియా అబ్దుల్లా



అందాల భామ ఫరియా అబ్దుల్లా.. క్రేజ్ రోజు రోజుకు పెరిగిపోతుంది. తెలుగులో జాతిరత్నాలు సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ. తొలిసినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. జాతిరత్నాలు సినిమాలో అందం, అమాయకత్వం కలబోసినా పాత్రలో నటించి ఆకట్టుకుంది ఈ చిన్నది. ఆతర్వాత ఈ ముద్దుగుమ్మకు వరుస ఆఫర్స్ వచ్చాయి. అలాగే కొన్ని సినిమాల్లో చిన్న చిన్న గెస్ట్ పాత్రల్లోనూ నటించింది. అలాగే స్పెషల్ సాంగ్ కూడా చేసింది ఈ అమ్మడు. ఇక ఈ చిన్నది హీరోయిన్ గా చేసిన సినిమాలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. కానీ చివరిగా మత్తువదలరా 2 సినిమాతో హిట్ అందుకుంది ఫరియా అబ్దుల్లా. మత్తువదలరా 2 సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా నటనతో పాటు గ్లామర్ పరంగానూ ఆకట్టుకుంది. ఈ సినిమాతోనే సింగర్ గాను మారిపోయింది ఈ వయ్యారి భామ. మత్తువదలరా 2 సినిమాలో ఓ సాంగ్ పాడింది. ఇక ఇప్పుడు బయట రాప్ సాంగ్స్ కూడా పాడుతుంది ఈ చిన్నది. ఇదిలా ఉంటే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ చిన్నది.. లేటెస్ట్ గా చీరకట్టులో వయ్యారాలు



# లండన్‌లో ప్రియాంక దీపావళి వేడుకలు

బాలీవుడ్ నటి, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. తన భర్త నిక్ జొనాస్‌తో కలిసి ఫ్రెండ్స్, ఫ్యామిలీ మెంబర్స్‌తో వేడుకలను గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి హాలీవుడ్ స్టార్స్, ఫ్రెండ్స్‌కు ప్రత్యేకంగా పార్టీ ఇచ్చారు. లోని జింఖానా రెస్టారెంట్‌లో వీరు తమ ఫ్రెండ్స్‌కు ఈ పార్టీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా పీసీ సంప్రదాయ చీర కట్టులో మెరిశారు. సబ్యసాచి డిజైన్ చేసిన రెడ్ శారీలో ఎంతో అందంగా కనిపించారు. నిక్ సైతం సంప్రదాయ కుర్తా ధరించి ఆకట్టుకున్నారు. పార్టీ సందర్భంగా తమ ఫ్రెండ్స్‌కు వీరు ఇండియన్ స్వీట్స్‌ను గిఫ్ట్‌గా అందించినట్లు తెలుస్తోంది. పీసీ దివాళీ పార్టీకి సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**